వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 9, నవంబర్, 2022 16 పేజీలు

## మునుగోడు ప్రజలు బిజెపికి సరైన బుద్ధి చెప్పారు



2లో..

# ఆకు తెగులుతో ఆందోళన



2 లో..

**పసుపు రైతుల పరేషాన్**

**మర్రి ఆకు తెగులు, దుంప వేరు కుళ్ళు తెగులతో పసుపు పంట దిగుబడి తగ్గే ఆవకాశం**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : పసుపు దిగుబడి ఈసారి భారీగానే తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. గత ఆగష్టు మాసం నుండి ఆక్టోబర్ వరకు మూడు మాసాలు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురవడంతో దాని ప్రభావం ఈసారి పసుపు పంట దిగుబడిపై పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షకాలం మొదటి నుండి వర్షాలు అధికంగా కురవడంతో వర్షపాతం ఈ సంవత్సరం 20శాతం ఆధికంగా నమోదు అయింది.

### కొత్తగూడెంలో రేపు టిబిజికెఎస్

# వర్కింగ్ కమిటీ సమావేశం

**ఎఐటియుసి-సిఐటియు పొత్తులపై చర్చలు**

**కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం**

జయశంకర్ భూపాలపల్లి , ప్రభాతవార్త: సింగరేణి కార్పొరేట్ ఏరియా కొత్తగూడెంలో ఈ నెల 10వ తేదీ శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) వర్కింగ్ కమిటీ సమావేశం జరుగనుంది. కొత్తగూడెం బస్ స్టాండ్ సమీపంలోని (కెసిఓఎ) కొత్తగూడెం క్లబ్‌లో ఉదయం 10గంటలకు ఈ సమావేశం జరుగుతుంది. యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యులు

# పౌర్ణమి వేళ నాగుపాము నాట్యం



నెల్లికుదురు ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శివాలయంలో నాగుపాము నాట్యం చేస్తూ దర్శనమిచ్చింది. కార్తీకపౌర్ణమి వేళ స్థానిక శివాలయంలోని గర్భగుడికి ఎదురుగా శివుడిని దర్శిస్తూ పాము తదేకంగా శివయ్యను చూస్తూ ఉండిపోయింది. ఈ దృశ్యాని చూడటానికి వందలాది మంది భక్తులు శివాలయానికి వచ్చి శివనామస్మరణ చేస్తూండగా నాగుపాము కూడా నాట్యమాడినట్లుగా కనువిందు చేసింది.

# ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి



2 లో..



వర్ధన్నపేట, ప్రభాతవార్త వర్ధన్నపేటలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ఒకే కుటుంబంలో ముగ్గురు మృతిచెందిన సంఘటన వర్ధన్నపేట మున్సిపాలిటి పరిధిలోని డీసీతండా వద్ద చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా శంకరాపురానికి చెందిన ఇల్లూరి కృష్ణారెడ్డి(40) వరంగల్‌లోని పెరుకవాడలో గత 14 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. ఇటీవల తన సగ్రామంలో అయ్యప్పస్వాములకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించుటకు వెళ్లారు.



# ఆకు తెగులుతో ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

పసుపు పంట విత్తనం దశలోనే ఆధిక వర్షాల వల్ల, వరదల వల్ల కుళ్ళిపోయి దిగుబడిపై ప్రమాదం చెబుతుందని, అలాగే ప్రస్తుతం మరి ఆకు (ఆకుపచ్చ) తెగులు వ్యాపించడంతో పంటపై ప్రభావం చూపుతుంది. నవంబర్, డిసెంబర్ మాసాలలో దుంపలు ఊరి దిగుబడి పెరుగుతుంది. కానీ మర్రి ఆకు తెగులు, దుంప వేరు కుళ్ళు తెగులతో పసుపు పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పసుపు పంట సాగు భారీగా తగ్గింది. వాస్తవంగా పసుపు పంటకు రైతులు నీటి తగులను అందిస్తారు కానీ ఈ సారి కురిసిన అధిక వర్షాలకు పంట మొదలు నుండి రైతులు నీటిని తీసి వేసిన పరిస్థితి నెలకొంది. దీంతో ఆధిక మొత్తంలో పసుపు పంటకు మర్రి ఆకు, దుంప కుళ్ళు తదితర తెగుళ్ళు పంటను ఎక్కువగా ఆశించాయి. దీంతో పసుపు పంట ఎండిపోయినట్లుగా తయారైంది. దీనికి మర్రి ఆకు తెగులు కారణం అని ఆధికారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెగులు సోకడంతో ఆ ప్రభావం దిగుబడిపై చూపుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పసుపు దిగుబడి ధరణీయంగా తగ్గిపోవచ్చని నిపుణుల అంచనా, ఎకరానికి 20 క్వింటాళ్ళు మించక పోవచ్చునని ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 15 క్వింటాళ్ళు ఉంచకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత సంవత్సరం భారీ అంచనాలతో పసుపు పంట సాగు చేస్తున్న రైతులకు దిగుబడి తగ్గే అవకాశం కనిపిస్తుంది. కనీసం మార్కెట్‌లో గిట్టుబాటు ధర అయినా సరిగా లభిస్తే బాగుంటుందని రైతులు ఆశిస్తున్నారు.

## మునుగోడు ప్రజలు బిజెపికి సరైన బుద్ధి చెప్పారు

జనగామ, నవంబర్ 8, ప్రభాతవార్త

మునుగోడు ప్రజలు బిజెపి పార్టీకి చెంపపెట్టులాంటి సరైన బుద్ధి చెప్పారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడంపై మంగళవారం జనగామ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి దయాకర్‌రావు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బండి సంజయ్ హమీద్ షా చెప్పులు మోషాడు కాబట్టే డిల్లీ వరకు తెలిసేటట్లు మునుగోడు ప్రజలు చెప్పుతో కొట్టినట్లు టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. బిజెపి పార్టీ రాజగోపాల్‌రెడ్డిని 18వేల కోట్లకు కొని ఆయన బలిపశువును చేశారని, హైదరాబాద్‌లో భాగ్యలక్ష్మి టెంపుల్‌ను, వరంగల్ ఎన్నికల కోసం భద్రకాళి ఆలయాన్ని, మునుగోడు ఎన్నికల కోసం యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని అడ్డుపెట్టుకొని నాటకం ఆడారన్నారు. మునుగోడులో బిజెపి ఇచ్చిన హామీలు దేశం మొత్తం అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫేస్టోలో మాట్లాడాలని యువకులు, విద్యార్థులు బిజెపి మత సిచ్చులో పడకండన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో మాట్లాడిన కిషన్‌రెడ్డికి సిగ్గు ఉండాలి, కరీంనగర్‌లో ఒక మెడికల్ సీటు తెచ్చుకొని బండి సంజయ్ దద్దమ్మ ఎక్కువ మాట్లాడుతున్నాడని బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందన్నారు. ధరల పెరుగుదలకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమే అన్నారు. హమీద్‌షా, రాజగోపాల్‌రెడ్డి తెలంగాణలో సిచ్చు పెట్టడానికే ఈ ఎన్నికలు తెచ్చారన్నారు. ఇప్పుడు అయినా రాజగోపాల్‌రెడ్డి సిగ్గు తెచ్చుకోవాలని కమ్యూనిస్టులు కూడా మాకు సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మునుగోడు ప్రజలు కేసిఆర్‌ను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా టిఆర్ఎస్ కార్యకర్తలు, పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇంటిపై దాడి

**- అర్ధరాత్రి ఇంటిపై రాళ్లు రువ్విన దుండగులు**

**- ఇంటికి అమర్చిన అద్దాలు, గేటు ద్వంసం**

**- పార్టీలోని కొందరు పెద్దల హస్తంతోనే దాడి అంటున్న వైస్ చైర్మన్**





ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా ఇంటిపై సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. దుండగుల దాడిలో జానీపాషా ఇంటికి అమర్చిన అద్దాలు, కిటికీలు, గేటు ద్వంసమయ్యాయి. ఇంటిపై రాళ్లు రువ్వి, భయానక వాతావరణం సృష్టించడంతో భయాందోళనకు గురైన వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు వచ్చే లోపే రాళ్లదాడికి పాల్పడిన దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అర్ధరాత్రి వేళ ఇంటి ముందు ఉన్న వీధిలైటును నిలిపివేసి ఇంటిపై రాళ్లు వేయడంతో కిటికీ అద్దాలు పగిలి ఇంట్లోకి అద్దాలు ముక్కలై పడిపోయాయి. ఇంటి గేటును కూడా ద్వంసం చేసే ప్రయత్నం చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలపై వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా మాట్లాడుతూ తనపై కక్ష కట్టిన కొందరు దాడికి యత్నిస్తున్నారని గత కొంత కాలంగా సమ్మయ్య, రాజు, రామ్‌లాల్ అనే వ్యక్తులు తాను ఎక్కడికి వెళ్లినా రెక్కీ నిర్వహిస్తున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. వారితో తనకు ప్రాణహానీ ఉందని ఆయన అంటున్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి తాను ఉద్యమకారునిగా ఉంటూ 130 కేసుల్లో ఉన్నానని సాధారణ స్థాయి నుంచి రాజకీయంగా ఎదుగుతున్న తనపై తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలోని కొందరు నాయకుల ప్రోత్సాహంతో హతమార్చే ప్రయత్నాలు జరగుతున్నాయని ఆరోపించారు. సోమవారం ఉదయం వైస్ చైర్మన్‌కు చెందిందిగా భావిస్తున్న మామిడి తోటలో 120కి పైగా మామిడి చెట్లను నరికి వేయగా, కొన్ని గంటలు తిరగక ముందే ఆయన ఇంటిపై దాడి జరగడం ఇల్లెందు పట్టణంలో చర్చనీయాంశమైంది. దాడికి పాల్పడిన దుండగుల్ని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని ఆయన కోరుతున్నారు. ఈ దాడుల వెనక రాజకీయ నేపథ్యం దాగి ఉందని, రాజకీయ వైరంతో భూవివాదాలను సాకు చూపి దాడులు చేస్తున్నారని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

# కేటుగాళ్ళపై ఉక్కుపాదం



పాల్వంచక్రైం, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులు వరుస కార్డన్ సర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తు న్నారు. అక్రమంగా దందాలకు పాల్పడే వాళ్ళ ని అదుపులోకి తీసుకుంటున్నారు. అనుమా నితులను అరెస్ట్ చేయటంతో పాటు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు. వనమా కాలనీ, హోమాలీ కాలనీలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొత్తంగా 250 వాహనాలను తనిఖీ చేశారు. దీనిలో 50 వాహనాలకు సంబంధిత పత్రాలు లేవని గుర్తించి అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో పట్టణ ఎస్ఐ నరేష్, ట్రాఫిక్ ఎస్ఐ నాగబిక్షంతో పాటు 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో రేపు టిబిజికెఎస్ వర్కింగ్ కమిటీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి..)

దాదాపు వంద మంది ముఖ్య కార్యకర్తలచే ఈ కమిటీ ఉంటుంది. అలాగే ఈ కమిటీలో సింగరేణి విస్తరించి ఉన్న పదకొండు డివిజన్ల నుంచి ఇందులో సభ్యులు ఉంటారు. ఈ సమావేశం ముఖ్యమైన అంశాలను చర్చిస్తుంది. ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల గురించి మాట్లాడే అవకాశాలు ఉన్నాయి. సంఘం ఎన్నికలతోపాటు ఈ సారి జరుగబోయే ఎన్నికలలో వామపక్ష పార్టీలకు చెందిన ఎఐటియుసి-సిఐటియు సంఘాలతో పొత్తు పెట్టుకొని ఎన్నికలకు పోయే అవకాశాలపై చర్చిస్తారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల దరిమిలా సింగరేణి సంస్థలో జరుగబోయే ఎన్నికలలో వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలతో పొత్తు తప్పనిసరిగా ఉండే అవకాశాలు గమనించి ఈ సమావేశంలో చర్చలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సింగరేణి వ్యాప్తంగా ఉన్న టిబిజికెఎస్ ముఖ్య వంద మంది, ముఖ్యమైన కార్యకర్తలచే జరిగే ఈ సమావేశంలో పొత్తు పెట్టుకోవాల్సి వస్తే ఏఏ సంఘానికి ఎన్ని డివిజన్‌లు వారు కావాలంటున్నారు, టిబిజికెఎస్ ఏఏ యూనియన్‌కు ఎన్ని డివిజన్లు ఇవ్వగలుగుతుందని ప్రధానంగా చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి ముఖ్యమైన అంశాలు చర్చించి సూచనప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే ఈ సమావేశంలో ఎన్నికలలో పొత్తులతోపాటు ఏ సంఘానికి ఎన్ని డివిజన్లు కేటాయించాలన్న విషయంపై అందరి అభిప్రాయాలను సేకరించి యూనియన్ ఒక ఉమ్మడి అభిప్రాయానికి వచ్చే అవకాశాలు బలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వరంగల్ నరగానికి కారులో బయల్దేరారు. డీసీతండా వద్దకు రాగానే రోడ్డు పక్క ఆగి ఉన్న లారీని భలంగా డీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు కృష్ణారెడ్డి వరలక్ష్మి (35), కుమారుడు వెంకటసాయిరెడ్డి(14) అక్కడికక్కడే మృతిచెందగా సమాచారం అందుకున్న పోలీసులు కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను జెసిబి సహాయంలో వెలికి తీశారు. కాగా కారులో ప్రయాణిస్తున్న వారు 9మంది ఉండగా, మిగతా ఆరుగురు రవీందర్‌రెడ్డి, లక్ష్మీదేవి, విజ్ఞాన్, హేమలతరెడ్డి, శ్రీధర్‌లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరళించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా రామాలయం తలుపులు మూసివేత

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి దేవస్థానం లో దేవస్థాన అదికారులు, అర్చకులు మంగళవారం పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా 7.30 నిమిషాలకు దేవస్థానం తలుపులను మూసివేశారు. తిరిగి సాయంత్రం గ్రహణం గడియలు పూర్తి అయిన తరువాత 7.30 గంటలకు దేవస్థాన తలుపులు తెరిచారు. తలుపులు తెరిచిన అనంతరం ఆలయంలో శుద్ధి సంప్రోక్షణ కార్యక్రమాలు పూర్తి అయిన తరువాత శ్రీస్వామి వారి దర్శనం పునఃప్రారంభించారు. బుధవారం తెల్లవారుజాము నుండి యధావిధిగా భక్తులకు దర్శన సౌకర్యాలు కల్పించనున్నారు.

## శేషగిరినగర్ సర్పంచ్ సాక్షిగా భూ కబ్జా

**నిద్ర నటిస్తున్న అధికార యంత్రాంగం**

**సర్పంచ్ అనుమతిస్తే కట్టుకుంటున్నామంటున్న కబ్జాదారులు**

లక్ష్మీదేవీపల్లి, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణాన్ని ఆనుకుని ఉన్న లక్ష్మీదేవిపల్లి మండల శేషగిరినగర్ పంచాయతీలో సర్పంచ్ సాక్షిగా నడిరోడ్డు పక్కన బీపీఎల్(దారిద్ర్య రేఖ దిగువ ఉన్న) భూమి కబ్జాకి గురవుతోంది. కొత్తగూడెం పట్టణ శివారులో గల శేషగిరినగర్ కాలనీ మొదటి లైన్లో సింగరేణి పంప్ హౌజ్ పక్కన స్థలాన్ని కొందరు అపరిచితులు కబ్జా చేశారు. ప్రస్తుతం అక్కడ కమర్షియల్ షటర్‌తో వ్యాపార సముదాయానికి నిర్మాణం జరుపుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులకి స్థానిక సర్పంచ్ అనుమతిస్తే కట్టడం ప్రారంభించామని కబ్జాదారులు చెప్పడం కొసమెరుపుగా మారింది. ఎలాంటి పన్ను, ఇంటి నెంబర్ లేకుండానే 100 ఫీట్ల ప్రతిపాద వచ్చిన రోడ్డు పక్కన భూ కబ్జా చేసి, కమర్షియల్ కట్టడం నిర్మాణం చేయడం పట్ల సంబంధిత అధికారులు సైతం నోరు మెదపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారుల ద్వారా నివేదిక పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై ప్రభాతవార్త స్థానిక పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ... మా పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదని తెలిపారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించాలి

నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

నకిలీ వరి విత్తనాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల పరిహారం అందించి నాసిరకం విత్తనాలు సరఫరా చేసిన విత్తన కంపెనీల యజమానులపై పిడి ఆక్ట్ నమోదు చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పెద్దారపు రమేష్,తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కారదర్శి సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మంగళవారం అఖిల భారత కిసాన్ ఫెడరేషన్(ఏఐకెఎఫ్),తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతుల పంట చేలను సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కొన్ని విత్తన కంపెనీలు నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతుల్ని నిండా ముంచుతున్నాయని అందుకు



ప్రత్యక్ష ఉదాహరణ శ్రీ విఫల సీడ్స్ కంపెనీ పేరుతో 1001 రకం,1061 మంగళం సీడ్స్,1262 హిరణ్మె సీడ్స్ అని రైతులు విత్తనాలు కొనుడోలు సమయంలో ఎకరాకు 40 బస్తాల పైబడి దిగుబడి వస్తుందని పెట్టుబడి తక్కువ అని ఆశ చూపించి విత్తనాలు అంటగట్టారని కానీ ఆచరణలో వరి సరిగా వదులు రాక పిలకల వేయగా తాలు గింజలతో రైతుల్ని తీవ్ర ంగా నష్టపరిచి ఎకరాకు కనీసం 10 బస్తాలు సైతం పండని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్త చేశారు.రైతులు ఎకరాకు సుమారు 30 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఇలాంటి స్థితిలో రైతులకు అండగా ఉండాల్సిన వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పైపై కార్యక్రమాలకే పరిమితమవుతూ రైతుల సమస్యల్ని పంటలను విస్మరించారని ఆరోపించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.లేకపోతే రైతులను సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓదెల రాజన్న, ఏఐకెఎఫ్ స్థానిక నాయకులు నేలవెళ్లి సుబ్బారావు, రైతులు కందికట్ల నాగయ్య, ఊగ ఉప్పలయ్య, వలుగుల రాజు, కందికట్ల కొమ్మలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పట్టిక స్వాధీనం

**-ముగ్గురు అరెస్టు, నాలుగురు పరారీ**

**-వీటి విలువ 27.50 లక్షలు**

కురవి, నవంబర్ 08, ప్రభాతవార్త:

బెల్లం తయారీకి ఉపయోగించే నల్లబెల్లం పట్టికను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసుల తనిఖీల్లో పట్టుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్లు, నలుగురు పరారీలో ఉన్నట్లు మహబూబాబాద్ ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. మంగళవారం సీరోలు మండలంలోని సీరోలు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీరోలు పోలీసులు కాంపెల్లి వద్ద మంగళవారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానంగా ఉన్న లారీని తనిఖీ చేస్తున్న క్రమంలో దుండగులు పారిపోయే ప్రయత్నం చేయడంతో వారిని వెంబడించి సీరోలు



ఎస్సై, టాస్క్‌ఫోర్సు సిబ్బంది చాకచాక్యంగా అరెస్టు చేశారు. పట్టుబడ్డ లారీ నెంబర్ టిఎస్ 28డి, 5557 కాగా డ్రైవర్ సాయన్న, క్లీనర్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. పరారీలో చిన్నగూడురు మండలం రాములు తండాకు చెందిన వారిగా బానోతు మోహన్, బానోతు కృష్ణ అలియాస్ చిట్టీ, దారావత్ భాస్కర్‌లు ఉన్నారు. వీటి విలువ 27.50 లక్షలు ఉన్నట్లు తెలిపారు. వీరిపై గతంలో కూడా కేసులు ఉండడంతో పీడీయాక్టు అమలు చేయనున్నట్లు తెలిపారు.

**దంతాలపల్లిలో...**

దంతాలపల్లిలో టిఎస్ 15 యూబి 1086 టాటా టార్పో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టుకున్నట్లు ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు. వాహన డ్రైవర్ లాకావత్ రాజేష్ పట్టుకోగా, మరో వ్యక్తి బాదావత్ భాస్కర్ పరారీలో ఉన్నట్లులో తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా అత్యంత ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్సు సీఐ శ్రీనివాస్, ఎస్సై నరేష్‌తో పాటు పలువురి సిబ్బందికి ప్రోత్సహం అందజేశారు. ఈ సమావేశంలో తొర్రూర్ డిఎస్పీ రఘు, మరిపెడ సీఐ సాగర్, సీరోలు ఎస్సై లావుడ్యా నరేష్, సిబ్బంది మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# యజమాని నిర్లక్ష్యానికి బలైన నిండు ప్రాణం

**36 గంటల పాటు శ్రమించి ఫైర్ పోలీసు సిబ్బంది**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతుడి భార్య**

రఘునాథపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని కోమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల వ్యవసాయ బావిలో ప్రమాధవశాత్తు పడి మృతిచెందిన బిచ్చాల ఎల్లయ్య(50) మృతదేహం సుమారు 38 గంటల తర్వాత మంగళవారం ఉదయం బావిలో తేలింది. బిచ్చల ఎల్లయ్య ఈ నెల ఆరున ఆదివారం వ్యవసాయ బావిలో ప్రమాదవవాత్తు పడి మృతి చెందిన విషయం. విధీతమే. కోమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల హన్మకొండకు చెందిన యర్రవెల్లి తిరుపతిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గత మూడు నెలల నుండి మృతుడు బిచ్చాల ఎల్లయ్యతో పాటు అతని భార్య శోభ పాలేర్లుగా పని చేస్తూ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్లలోనే నివాసముంటున్నారు. విశాలంగా ఉన్న వ్యవసాయ బావి చుట్టు హన్మకొండకు చెందిన యాజమాని యెర్రవెల్లి తిరుపతిరెడ్డి ఎలాంటి రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడం వల్లనే బోరు మోటారు వేయడానికి వెళ్లిన తన భర్త ఎల్లయ్య కాలు జారి వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడని, మృతుని భార్య బిచ్చాల శోభ మంగళవారం.



పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. యాజమాని నిర్లక్ష్యం వల్లనే నా భర్త నిండు ప్రాణం బలైందని. నాభర్త మృతికి పరోక్షంగా కారణమైన తిరుపతిరెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని బాదితురాలు శోభ పోలీసులను కోరారు.

## అధిక దిగుబడినిచ్చే మొక్కజొన్నను సాగుచేయాలి

గీసుగొండ,నవంబర్ 8, ప్రభాతవార్త

రైతులు అధిక దిగుబడినిచ్చే మొక్కజొన్న విత్తనాలనే సాగుచేయాలని యుపీఎల్ కంపెనీ వరంగల్ జిల్లా జోనల్ మేనేజింగ్ డైరెక్టర్ చింతము వినయ్ తెలిపారు. గీసుగొండ మండల కొనయమాకుల గ్రామాల్లో మంగళవారం యుపిఎల్ కంపెనీ వారు మొక్క జొన్నసాగు విధానంపై గ్రామంలో ప్రదర్శన నిర్వహించి సాగు విధానంపై రైతులకు అవగాహణ కల్పించారు. అనంతరం యుపిఎల్ అడ్వాంటా పీఏసీ 741 అనే రకం, మొక్కజొన్న సీడ్‌ను స్థానిక గ్రామ రైతు సాంబరాజు తమ పొలంలో సాగు చేయగా ఎకరానికి 49 క్వింటాళ్లు రావడంతో కంపెనీ వారు రైతును అభినందించారు. ఈ సదర్భంగా చింతం వినయ్ మాట్లాడుతూ రైతులు, గుర్తింపు లేని కంపెనీల విత్తనాల వాడి మోసపోవద్దని యుపిఎల్ కంపెనీ



అన్ని రకాల నాణ్యతమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. (పీఏసీ 741 అడ్వాంట్) రకము మొక్కజొన్న విత్తనాలు వేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి

**-తాడిచర్లలో విషాదం**

మల్హర్‌రావు, నవంబర్ 8, ప్రభాతవార్త



స్నానం చేసేందుకు చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన విషాధకరమైన సంఘటన మండలకేంద్రమైన తాడిచర్లలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. కొయ్యూర్ ఎస్ఐ-2 ప్రశాంత్, స్థానికులు తెలిపిన వివరాల మేరకు తాడిచర్ల గ్రామానికి చెందిన మేరుగు గట్టయ్య(47) అనే వ్యక్తి తన పెద్దమ్మ గత మూడు రోజుల క్రితం చనిపోగా మూడో రోజు కర్మ కార్యక్రమంలో భాగంగా స్నానం చేసేందుకు ఎర్రగుంట చెరువులోకి దిగి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో జేసిబి తవ్విన భారీ గుంతలోకి వెళ్లి నీట మునిగి పోయడు. విషయం తెలుసుకున్న బంధువులు నీట మునిగిన గట్టయ్యను రక్షించేందుకు బయటకు తీయగా అప్పటికే విగత జీవిగా కనిపించడంతో కుటుంబ సభ్యుల, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలానికి కొయ్యూర్ ఎసఖై-2 ప్రశాంత్ చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా గుడుంబా

# స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**-ఏడుగురు నిందితుల అరెస్టు**

**-ఎక్సైజ్ సీఐ రమేష్‌చందర్**

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:



జిల్లాలోని దోర్నకల్ మండలం తెల్లబండతండా, బోటిమీదతండా, కురవి మండలంలోని లింగ్యాతండా, మహబూబాబాద్ మండలంలోని బోడగుట్ట తండాల్లో మంగళవారం మహబూబాబాద్ పరిధిలోని ఎక్సైజ్‌శాఖ, ఎస్టీఎఫ్ హైదరాబాద్, ఎన్‌ఫోర్సుమెంట్ వరంగల్ డిటీఎఫ్ స్టేషన్లకు సంబంధించిన అధికారులు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ రమేష్‌చందర్ తెలిపారు. ఈ దాడుల్లో మొత్తం 5 కేసులు నమోదు చేయగా ఏడుగురు నిందితులను, 25 లీటర్ల గుడుంబా, 50 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక స్వాధీనం చేసుకొని 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఏడుగురు నిందితుల్లో ముగ్గురు మహిళలున్నారని నిందితులు ఎవరైనా సరే బైండోవర్లు ఉల్లఘించిన వారిని గుర్తించి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రవేశపెట్టడం జరిగిందని మిగిలిన నలుగురిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేశామన్నారు.

# మాలమహానాడు జిల్లా ప్రచార కార్యదర్శిగా చదల

నెల్లికుదురు,నవంబర్ 8,ప్రభాతవార్త



జాతీయ మాలమహానాడు జిల్లా ప్రచార కార్యదర్శిగా మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన చదల యాకాంతంను నియామకం చేసినట్లు జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాలల అభ్యున్నతికై యాకాంతం చేస్తున్న విశేషసేవలను గుర్తించి జిల్లాలో ఆయన సేవలను వినియోగించుకునేందుకు ఏకగ్రీవంగా జిల్లా ప్రచారకార్యదర్శిగా నియామకం చేయడంతో మాలమహానాడు భలోపేతం అవుతుందని అశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య,రాష్ట్ర పోలిట్‌భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్,మాలమహానాడు జిల్లా జర్నలిస్టు గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్,పగిడిపెల్లి రాములు,సంద శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పరకాల వార్త

## ఘనంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త*



తెలంగాణ కాంగ్రెష్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పరకాల పట్టణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను కా ంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షుడు దూబాసి వెంకటస్వామి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చిన తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మంచి జోష్ రావడం జరిగిందన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి తీసుకున్న తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే విధంగా ఎక్కడ సభలు చెప్పినా ప్రజలు సభకు రావడం జరిగిందని ఈ క్రమంలో దళిత బందు పథకాన్ని అమలు చేయాలని అదేవిధంగా బీసీ మైనార్టీలకు కూడా సంక్షేమ బందువులను అమలు చేయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తలవంచే విధంగా సభలను నిర్వహించడం జరిగిందన్నారు. 2023 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 85 సీట్లు రావడం ఖాయమని వెంకటస్వామి జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ కట్కూరి దేవేందర్‌రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, మాజీ ఎంపిపి ఒంటేరు రాంమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్‌కుమార్, మంద నాగరాజు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ అలీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పబ్బ శ్రీనివాస్, మచ్చ సుమన్, మడికొండ చంగల్, చందుపట్ల రాజిరెడ్డి, జీవన్‌రెడ్డి, మాచబోయిన రాజు, రాము, కాంగ్రెస్ నాయకులు, బండారి కృష్ణ, మద్దెల భద్రయ్య, కొయ్యడ రాజేష్, మంద చిన్ని పాల్గొన్నారు.

## ఎన్.ఐ.టి లో సీటు పొందిన అర్ డి ఎఫ్ విద్యార్థి

*పర్వతగిరి, నవంబర్ 8, ప్రభాతవార్త*



వనిత అచుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో ఎమ్‌పిసి పూర్తి చేసిన బానోతు సుమతికి ఎన్.ఐ.టి అగర్తలో సీటు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.జనార్ధన్ తెలిపారు.బానోతు సుమతి అర్.డి.ఎఫ్ సంస్థలలో మొదటి క్లాస్ నుండి ఇంటర్ వరకు పూర్తి చేసింది.తల్లి కూలీ పని చేస్తుంది,సిత్యాతండా కనీస సౌకర్యాలు కూడా లేని ఇల్లు.జీవితంలో ఏదైన సాధించాలనీ కోరిక చిన్నప్పటి నుండి ఉండేది.అదే కోరిక ఈ రోజు ఎన్ ఐ టి లో సీటు సాధించింది.ఈ సందర్భంగా తండా వాసులు మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, పి.రమేష్, పి.యకంబ్రం, ఎవో, బాలు, లథిన్, ప్రవీణ్, సునీత, శ్రీలత, శ్రీరామమూర్తి, భిక్షపతి అభినందించారు.

## కోటిపుణ్యాల ఫలితం కార్తీక పున్నమి

### ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి

*పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త*



కోటి పుణ్యాల ఫలితం కార్తీక పున్నమి అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని భవానీ కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతి రోజు పర్వదినమే అగ్నితత్వం మాసమైన కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి చంద్రున్ని విశేషంగా ఆరాధించాలి మన పూర్వీకులు చెబుతారన్నారు. చంద్రుని విశేషంగా కొలవడంతో మానసిక చైతన్యం కుటుంబ శ్రేయస్సు భార్యభర్తల మధ్య సఖ్యత సంతాన సౌభాగ్యం కలిగి ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. సూర్యోదయానికి పూర్వమే తులసి కోట వద్ద 365 వత్తులను ఆవు నేతితో నవ్వుల నూనెతో తడిపి దీపాలను వెలిగించాలని, అలాగే బియ్యం పెండితో చేసిన దీపాలను, ఉసిరికాయ దీపాలను సమర్పిస్తే మంచిదని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సౌఖ్యం సౌభాగ్యం ఐశ్వర్యం కోరుకుంటూ చంద్రునికి భక్తితో దీపాలు సమర్పించి వేడుకున్నట్లు చెప్పారు. పార్వతి పరమేశ్వరులను లక్ష్మీనారాయణులను పూజిస్తే దనం సౌభాగ్యం, ఆరోగ్యం యాసస్సు లభిస్తాయన్నారు. ఆలయంలో ఉసిరి చెట్టు మహిళలతో కలిసి దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యవక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

**ఆలయంలో జ్వాల తోరణ మహోత్సవం....**

కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో జ్వాలతోరణ మహోత్సవంను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయంలో రాత్రి జ్వాల తోరణంను ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు నాగభూషణ శర్మ సంపత్‌కుమార్ శర్మల పర్యవేక్షణలో జ్వాలా తోరణంకు ప్రత్యేక పూజలు నిర్వంహించి చల్లా జ్యోతి చేతుల మీదుగా జ్వాలా తోరణాన్ని ప్రారంభించారు. అనంతరం తోరణం క్రింద నుండి మూడు ప్రదిక్షణలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జ్వాలా తోరణం అనగా చనిపోయిన ఆత్మను ముందుగా యమలోకానికి తీసుకుపోయేది అర్దమని అలాగే యమలోకంలో ఆత్మ చేసిన పాప, పుణ్యాలను బట్టి శిక్షించే అధికారం యమ ధర్మరాజుకు ఉంటుందని ముందు శిక్షించేది అగ్నిగుండంలోనే అలాంటి బాదలు తొలగించడానికి జ్వాలా తోరణం ఉపయోగపడుతుందన్నారు. ఎన్ని పాపాలు చేసినా ఈ జ్వాలా తోరణం క్రింద నుండి పోతే ఏడు జన్మల పాపాలు తొలగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మార్క ఉమాదేవి, పశుల లావణ్య, గొర్రె స్రవంతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ రైతాంగం కేసిఆర్ నాయకత్వం కోరుకుంటుంది

### ఎమ్మెల్యే ఆరూరి రమేష్

*ఐనవోలు, నవంబర్ 8, ప్రభాతవార్త*



యావత్ దేశ రైతాంగ కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుం టుందని వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మంగ ళవారం మండలంలోని రామ్‌నగర్ గ్రామంలో నందనం సొసైటి ఆద్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని డీసీసీబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో పాల్గొని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసిఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, యావత్ దేశ రైతాంగం కోరుకుంటుందని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి మార్నేని మధుమతి అధ్యక్షతన కళ్యానలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 68 లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పి కోఆప్షన్ నెంబర్ ఉస్మాన్‌అలీ, సొసైటి వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, ఏవో కవిత, సొసైటి డైరెక్టర్లు, మండల పార్టీ అద్యక్షులు కోల శంకర్‌రెడ్డి, రైతుబందు కోఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, తహసీల్దార్ రాజేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్, బిజెపిని గద్దె దింపాలి

### యువత మార్పు కోరుకుంటుంది

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాస్

*పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త*



దోపిడి పాలకులైన టిఆర్ఎస్, బిజెపి పార్టీలను గద్దె దింపేందుకు బహుజన సైన్యం సిద్ధం కావాలని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మంగళవారం పరకాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరకాల అసెంబ్లీ స్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్పి జిల్లా అధ్యక్షుడు శ్రీనిగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్పి పిలుపు అందుకొని యువతరం అంత స్వచ్ఛందంగా బీఎస్పి పార్టీ వైపు వస్తున్నారని తెలిపారు. దీంట్లో భాగంగానే ఈ నెల 11న ఆత్మకూరు, 13న నడికూడ, 15న పరకాల, 17న దామెర, 19న గీసుగొండ, 21న సంగెం మండలాల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత మార్పు కోరుకుంటుందని ఆ మార్పు బీఎస్పీ తోనే సాధ్యమని తెలిపారు. ఆదిపత్య, దోపిడి, నిరంకుష పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ఇంచార్జిలను నియమించారు. నాయకులు రాజు, కిషోర్, ప్రదీప్, వెంకటేష్, బిక్షపతి, కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన బిజెపి నేతలు

*పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో పరకాల గ్రామ శివారులోని వ్యవసాయదారుల పత్తి, కూరగాయలు వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికి వచ్చిన పంటలను పందులు ద్వంసం చేయడం కలియ తిరుగుతూ ఉండటం వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. గతంలో పందుల యజమానులకు మున్సిపల్ కమీషనర్‌కు రాతపూర్వకంగా కూడా తెలియజేసినప్పటికి నేటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఇలాంటి సంఘటన జరిగినప్పుడు రైతులను పందుల యజమానులను పిలిపించి కట్టడి చేశారన్నారు. పంట నష్టపోయిన రైతులు పందుల యజమనులను విషయం వివరించగా టిఆర్ఎస్ అధికార పార్టీ ప్రతినిధి స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు దుర్భాషలాడి బెదిరించి రైతుల పైన్నే ఎస్సీఎస్టీ కేసు పెట్టారని చెప్పారు. రైతులకు పంట నష్టం చెల్లించి వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు కేసులు పెట్టడాన్ని బిజెపి పరకాల పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ విషయం తెలిసినప్పటికి స్థానిక ఎమ్మెల్యే రైతులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో బిజెపి పార్టీ రైతుల పక్షాన పోరాడి రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, దేవునూరి మేఘనాథ్, స్థానిక కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, ప్రధాన కార్యదర్శి గాజుల నరింజన్, రైతులు కోడెల శ్రీనివాస్, ఆకుల రాంబాబు, ఆకుల బిక్షపతి, పిట్ట కిషోర్, ఆకుల రాజేందర్, దుప్పటి కలింగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక దీపోత్సవం

**నల్లబెల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం వేకువ జామున ఘనంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం చంద్ర గహణం సందర్భంగా దేవాలయాన్ని మూసివేయడం జరుగుతుందని వీరిని దృష్టిలో ఉంచుకొని వేకువ జాము సమయంలోనే భక్తులు దీపోత్సవానికి అధిక సంఖ్యలో హాజరై శివలాంగార్చన జరిపినట్లు దేవాలయ ధర్మకర్త పూజారులు కొండా లక్ష్మణస్వామి, కొండా కృష్ణస్వామి పేర్కొన్నారు. అనంతరం దీపోత్సవ కార్యక్రమం, రుద్రాభిషేకం సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 9గంటల లోపే దేవాలయాన్ని గ్రహణ కాలం అనంతరం మూసి వేస్తామని తదనంతరం ప్రక్షాలన చేసి మల్లి పూజలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ వేకువ జాము దీపోత్సవంలో స్థానిక మహిళలు, ఇతర గ్రామాల మహిళలు తదితరులు పాల్గొని 365 వత్తులను దేవాలయ ప్రాంగణంలో ఉన్న ఉసిరి చెట్టు ముందు కాల్చడంతో పాటు గర్భ గుడికి ఎదురుగా పిండితో చేసిన దీప ప్రమిదలతో దీపాలు వెలిగించారు. మొత్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేకువజాము దీపోత్సవం జరిగింది.



# అధిక దిగుబడినిచ్చే మొక్కజొన్నను సాగుచేయాలి

**గీసుగొండ,నవంబర్ 8, ప్రభాతవార్త**

రైతులు అధిక దిగుబడినిచ్చే మొక్కజొన్న విత్తనాలనే సాగుచేయాలని యుపీఎల్ కంపెనీ యం,డీ.ఓ చింతము వినయ్ తెలిపారు. గీసుగొండ మండల కొనయమాకుల గ్రామాల్లో మంగళవారం యుపిఎల్ కంపెనీ వారు మొక్క జొన్నసాగు విధానంపై గ్రామంలో ప్రదర్శన నిర్వహించి సాగు విధానంపై రైతులకు అవగాహణ కల్పించారు. అనంతరం యుపిఎల్ అడ్వాంటా పీఏసీ 741 అనే రకం, మొక్కజొన్న సీడ్‌ను స్థానిక గ్రామ రైతు గుండకారి, సాంబరాజు తమ పొలంలో సాగు చేయగా ఎకరానికి 38 క్వింటాళ్లు రావడంతో కంపెనీ వారు రైతును అభినందించారు. ఈ సదర్భంగా చింతం వినయ్ మాట్లాడుతూ రైతులు, గుర్తింపు లేని కంపెనీల విత్తనాల వాడి మోసపోవద్దని యుపిఎల్ కంపెనీ అన్ని రకాల నాణ్యతే వైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. (పీఏసీ 741 అడ్వాంట్) రకము మొక్కజొన్న విత్తనాలు వేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 128 రైతులు పాల్గొన్నారు.



## బిసీ కళాశాలకు అన్ని సౌకర్యాలను కల్పించాలి

**నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**

నూతనంగా మంజూరైన బీసీ కళాశాల బాలికల వసతి అద్దె భవనం మరియు వంట సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎబిసిడబ్ల్యూఓ సిహెచ్ రవీందర్ రెడ్డి ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని ఖానాపూర్ బీసీ కళాశాల బాలికల వసతి గృహం మంజూరై ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ కళాశాల బాలికల హాస్టల్ అద్దె భవనం మరియు హాస్టల్లో పనిచేసే వంట సిబ్బంది లేకపోవడం వలన ఖానాపూర్ హాస్టల్ విద్యార్థులు మరియు నర్సంపేట బీసీ కళాశాల బాలికల హాస్టల్ ఒకే చోట నిర్వహించడం వలన విద్యార్థులకు గదులు సరిపడ లేకపోవడం వలన చాలామంది విద్యార్థులు ప్రవేట్ హాస్టల్ ఆశ్రయిస్తూ మరికొంత మంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి రోజువారీగా కళాశాలకు వచ్చే పరిస్థితి నెలకొందని అన్నారు.కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి బీసీ ఖానాపూరం కళాశాల హాస్టల్ విద్యార్థులకు అద్దె భవనంతో పాటు అందులో పనిచేసే వంట సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వంశీ, శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, ప్రవీణ్, వినయ్, శ్రీకాంత్, ప్రవళిక, రమ్య, కావ్య శ్రీ, మంజూల, రమ్య,సునీత, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.



# దళిత జర్నలిస్టులకు దళితబందు పథకం అమలు చేయాలి

**పెద్దపల్లి - ప్రభాతవార్త**

పెద్దపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళితబందు పథకాన్ని అమలు చేయాలని జర్నలిస్టు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే దాసరి మనోహార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో 25-30 సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిలో ఉండి ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురతున్నారని వారు అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదిగాఉన్న జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా ఉద్యమించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబందు దళిత జర్నలిస్టులకు వర్తింపచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు జనగామ నిరంజన్, ఆరెల్లి మల్లేశ్, పులిపాక రామకృష్ణ,బందెల రాజశేఖర్, కుమ్మరి ముఖేష్, కల్లెపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం

**ఖానాపురం, నవంబర్ 8, ప్రభాతవార్త**

రాగంపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, పశువులలో ఉత ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ఐలయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు హాజరై రైతులు తమ పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించి మేలైన దూడలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇ. దేవేందర్‌రావు, డిఎల్‌డిఏ ఈసీ మెంబర్‌డా.వి.రఘుబాబు, కార్యనిర్వాహణాధికారి డీఎల్‌డీఏ వరంగల్, ఎండి. జాకీర్‌అలీ అడీఏవీహెచ్, పశువైద్యాధికారి లక్ష్మీ, డాక్టర్ ఎన్.రామ్మోహన్, డా.మంజిలాల్ తదితరులు, వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. జీవీవో కే. నాగేందర్, వీఏ మానస గోపాలమిత్ర సూపర్వైజర్, ఎండి.జహంగీర్, ఐఎన్‌టీఎస్ కంపెనీ ప్రతినిధులు, గోపాల మిత్ర కే. నర్సింహచారి, సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏ.భాస్కర్, రైతులు పాల్గొన్నారు




## సహృదయ అనాధ వృద్దాశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**



జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల కార్యచరణలో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి జాబిషెట్టి ఉపేందర్‌రావు వడ్డెపెల్లిలోని సహృదయ అనాధ వృద్దాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాలపై, వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన ఖచ్చితంగా ఉండాలని తెలియజేశారు. వృద్ధులకు సరైన ఆరోగ్యం, ఆహారం, భద్రత, పోషణ అందించడం అనేది. నిర్వాహకుల యొక్క ముఖ్యమైన కర్తవ్యం అని గుర్తు చేశారు. వృద్ధుల ఆరోగ్యం, వ్యక్తిగత సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆశ్రమంలోని వృద్ధుల వ్యక్తిగత, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు సక్రమంగా పెన్షన్లు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాథ వృద్ధులకు పండ్లను అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో సమృదయ అనాధ వృద్దాశ్రమం సంస్థ నిర్వాహకులు యాఖూబీ పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు

**చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త**



రైతులను మోసం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు బాదితులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని ఎల్లాయిగూడెం, పదహారుచింతల్‌తండా, చెరువుకొమ్ముతండా, బోడమాణిక్యతండా గ్రామాలకు చెందిన పలువురు గిరిజన రైతులు ఖరీఫ్ ప్రారంభంలో వరి పంటలు సాగు చేశారు. వరంగల్‌లోని శ్రీగణపతి సీడ్స్, కాపర్ ఫెస్టిసైడ్ షాపుల నుండి రాజాగోల్డ్ వరివిత్తనాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సుమారు 45మంది రైతులు ఈ వరి విత్తనాలు కొనుగోలు చేసి 118ఎకరాలలో సాగు చేశామన్నారు. అట్టి విత్తనాల ములంగా ఆశించిన దిగుబడి లేక తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు పేర్కొన్నారు. నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన నిర్వాహకులు మరోసారి మోసం చేశారన్నారు. ఈ మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాదిత రైతులు ఎస్ఐ తోట మహేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బోడ రవినాయక్, సాన్యనాయక్, దాంజ్య, నరేష్, మోహన్, బాబు, రవి, రమేష్ తదితరులు ఉన్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మంథని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం జడ్పీ చైర్మన్ పుట్ట మదు ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సంఘం కార్యాలయంలో జరిగిన పాలకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామంలో ఉదయం 10గంటలకు అదేవిధంగా మంథని మార్కెట్ కమిటీ కార్యాలయంలో 11గంటలకు మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో 11.30గంటలకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.




## వరంగల్ పశుసంవర్ధక శాఖఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం

ఖానాపురం, నవంబర్ 8, ప్రభాతవార్త



రాగంపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, పశువులలో ఉత ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాషబోయిన ఐలయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు హాజరై రైతులు తమ పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించి మేలైన దూడలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇ. దేవేందర్‌రావు, డిఎల్‌డిఎ ఈసీ మెంబర్ డా.వి.రఘుబాబు, కార్యనిర్వాహణాధికారి డీఎల్‌డీఏ వరంగల్, ఎండి. జాకీర్‌అలీ అడీఏవీహెచ్, స్థానిక పశువైద్యాధికారి డా. ఎస్.లక్ష్మీ, డాక్టర్ ఎన్.రామ్మోహన్, డా.మంజిలాల్ తదితరులు, వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. జీవీవో కే. నాగేందర్, వీఏ మానస గోపాలమిత్ర సూపర్వైజర్, ఎండి.జహంగీర్, ఐఎన్‌టీఎస్ కంపెనీ ప్రతినిధులు, ఎం. బుచ్చయ్యయాదవ్, స్థానిక గోపాల మిత్ర కే. నర్సింహచారి, సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏ.భాస్కర్, స్థానిక రైతులు పాల్గొన్నారు

.

## బిసీ కళాశాలకు అన్ని సౌకర్యాలను కల్పించాలి



నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

నూతనంగా మంజూరైన బీసీ కళాశాల బాలికల వసతి అద్దె భవనం మరియు వంట సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎబిసిడబ్ల్యూఓ సిహెచ్ రవీందర్ రెడ్డి ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని ఖానాపూర్ బీసీ కళాశాల బాలికల వసతి గృహం మంజూరై ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ కళాశాల బాలికల హాస్టల్ అద్దె భవనం మరియు హాస్టల్లో పనిచేసే వంట సిబ్బంది లేకపోవడం వలన ఖానాపూర్ హాస్టల్ విద్యార్థులు మరియు నర్సంపేట బీసీ కళాశాల బాలికల హాస్టల్ ఒకే చోట నిర్వహించడం వలన విద్యార్థులకు గదులు సరిపడ లేకపోవడం వలన చాలామంది విద్యార్థులు ప్రవేట్ హాస్టల్ ఆశ్రయిస్తూ మరికొంత మంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి రోజువారీగా కళాశాలకు వచ్చే పరిస్థితి నెలకొందని అన్నారు.కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి బీసీ ఖానాపూరం కళాశాల హాస్టల్ విద్యార్థులకు అద్దె భవనంతో పాటు అందులో పనిచేసే వంట సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వంశీ, శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, ప్రవీణ్, వినయ్, శ్రీకాంత్, ప్రవళిక, రమ్య, కావ్య శ్రీ, మంజూల, రమ్య,సునీత, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిసీసీ అధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు

నెక్కొండ, నవంబర్ 8, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ 2023 లో అధికారంలోకి రావడం ఖాయమనీ ఆశాభావం వ్యక్త చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఒబిసీ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మెట్టు నరసింహారెడ్డి, ప్రభాకర్ రావు, లావుడ్య తిరుమల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, భూయూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సంగం ప్రశాంత్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు



జాటోత్ భిక్షపతి, నాయకులు బండి శివ, ఈదునూరి ప్రభాకర్, వెంకన్న, చిన్న సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, కుసునోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పండుగ రోజు కూడా పస్తులే!

నెక్కొండ, నవంబర్ 8, ప్రభాతవార్త

నెక్కొండ మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయనీ వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మధ్యలో పండుగలు వచ్చిన కనీసం పండుగ చేసుకునే పరిస్థితి లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీ పర్పస్ వర్కర్స్ యొక్క బాధలు అంతా ఇంతా కాదు,ప్రభుత్వ విధానాలతో కార్మికులతో పాటు వారికి కూడా వెట్టి చాకిరి చేయించుకుంటూ,వేతనాలు మాత్రం సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఉన్న అన్ని రకాల పనులకు మమ్మల్ని వాడుకుంటూ, గ్రామపంచాయతీలో ఉన్నటువంటి డబ్బులు మాత్రం తీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులతో తమ కుటుంబాన్ని గడిపే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలను కూడా గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు వాడుకొని కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని, పండుగపూట రెండు జతల బట్టలు,సబ్బులు కూడా ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో



మండల ఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి చిలుకూరి వీరస్వామి, భాస్కర్, సింగం అయ్యమ్మ, సూరమ్మ, ఉపేంద్ర, సరూప, లక్ష్మి, పిట్టల రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా

నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

ఆర్‌అండ్‌బీ, పీఆర్‌అండ్‌డీ, టీఎస్ఎంఐడీసీ విభాగాలకు సంబందించిన ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కొత్తగా నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన, పెండింగ్‌లో ఉన్నటువంటి అన్ని హెల్త్ సబ్‌సెంటర్లు, రోడ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులో పూర్తిగా చేయాలని నిర్లక్ష్యం వహించిన అధికారులు, కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన రోడ్ల పనులను పూర్తి చేయకపోవడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లు పూర్తిగా ద్వంసం కావడం జరిగింది. దీనికి తోడుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కూడా రోడ్లు ద్వంసం కావడం జారిగిందని అలాంటి ద్వంసమైన రోడ్లను గుర్తించి వాటికి మంజూరి చేయించినప్పటికి అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్లు



పూర్తికావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. చెన్నారావుపేట నుండి మచ్చాపూర్ వరకు నిర్మించవలసినటువంటి రోడ్డు గత ఆరు నెలలుగా పూర్తికాకపోవడం నెక్కొండ నుండి ఇంటికన్నె వయా పెద్ద కోర్పోలు రోడ్డు కూడా మంజూరి అయినప్పటికి పూర్తి కాకపోవడం అదేవిధంగా నర్సంపేట నుండి నెక్కొండ ప్రధాన రహదారి పనులు కూడా ప్రారంభించకపోవడం వలన ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం నల్లబెల్లి ఎన్‌హెచ్ 365 నుండి గిర్నిబావి వరకు వయా దుగ్గొండి మీదుగా జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని కూడా సమీక్షించారు.

# ఆక్రమణకు గురవుతున్న గుట్ట

## విచ్చలవిడిగా మొరం తరళింపు

చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలో విచ్చలవిడిగా మొరం తరళిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ సమీపంలో కొద్ది రోజుల నుండి తవ్వకాలు చేస్తున్నారన్నారు. కొంత మంది దళారులు కుమ్మక్కై సమీపంలో ఉన్న గుట్ట మట్టిని యదేచ్ఛగా మట్టి తవ్వకాలకు రెవిన్యూ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉండగా సదరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్నారన్నారు. అట్టి మట్టిని వ్యాపారులు అధిక ధరలకు



విక్రయిస్తున్నారన్నారు. మొరాన్ని అక్రమంగా తవ్వుతున్నా అటు అధికారులు కాని ఇటు గ్రామపంచాయతీ గాని పట్టించుకోవడం లేదన్నారు. మొరం పొద్దంతా బహిరంగంగానే తరళిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై సంబందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలను అరికట్టాలని కోరుతున్నారు.

## గౌరవరం ప్రాజెక్టుపై పట్టింపేది ....?

**-ప్రతిపాదనలకే పరిమితం చేసిన అధికారులు**

**-ఇసుక బస్తాలతో నీళ్ళు పోకుండా కట్టకట్టెను**

**-వృధాగా పోతున్న గౌరవరం వాగు నీళ్ళు**

**-ప్రాజెక్టు నిర్మిస్తే 4వేల ఎకరాలకు సాగునీరు**

**-5 గ్రామాల ప్రజలకు అన్నపూర్ణగా నిలుస్తుంది**

**-నిర్లక్ష్యంగా ఐబీ అధికారులు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో నర్సాపురం సమీపంలో ప్రవహిస్తున్న గౌరవరం వాగు ప్రాజెక్టుపై పట్టింపేదని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాల కాలంగా వాగునీరు వృధాగా పోతున్నాయని, రైతులు సాగు చేసిన పంట పొలాలకు సాగు నీరు



లేక ఎండిపోతున్నాయని అన్నారు. వాగు వాయకట్ట క్రింద పొలాలు నర్సాపురం, ఐలాపురం, గంగారం, భూపతిపురం, తంబాపురం, ఈ గ్రామాల పరిధిలోని పంట పొలాలకు సాగునీరు పారకం కలుగుతుంది. 1985లో వాగుపై సెక్టార్ నిర్మించెను. శిథిలావస్థకు చేరిన సెక్టార్ పాడై పోయి పనిచేయడం లేదు. దీంతో వాగు నీరు అంతా వృధాగా పోతుంది. 28 గంటలు జీవనదిగా ప్రవహించే గౌరారం వాగు నీటిపై వందలాది మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. గౌరారం వాగు నీళ్ళు పంటపొలాలకు సాగునీరు అందినట్లు అయితే ఐదు గ్రామాల ప్రజలకు అన్నపూర్ణగా నిలుస్తుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ఐటిడీఏ పరిధిలో గౌరవరం వాగు ప్రాజెక్టు ఆనకట్ట నిర్మాణంపై పలు దఫాలుగా రైతులు ఐటిడిఏ అదికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. అయినప్పటికి సంబంధిత శాఖ



అదికారులు తాడ్వాయి మండల సర్వసభ్య సమావేశంలో వాగు విషయాన్ని దృష్టికి తెచ్చారు. ఆనకట్ట విషయంపై ప్రతిపాదనలు పంపించామని, సాగునీటి కమీషనర్ దగ్గర ఉందని, కమీషనర్ ఆదేశాలు వచ్చిన తరువాతనే ప్రాజెక్టు నిర్మాణానికి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ క్రమంలో సాగునీరు అందకపంటపొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## 30న జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

**ములుగు డీఈఓ జి.పాణిని**

**ములుగు డిఎస్ఓ ఏ.జయదేవ్**

*ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :*

విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా స్థాయిలో, జాతీయ స్థాయిలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రేస్ ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు డీఈఓ జి. పాణిని, డిఎస్ఓ అప్పని జయదేవ్ తెలిపారు. ఆరోగ్యం, సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై పోటీలు ఉంటాయని విద్యార్థులు తమ ప్రాజెక్టుల కోసం ఈ నెల ఆఖరు వరకు సంబంధిత లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకుగాను జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలల నుండి ఒక్కొక్క సైన్స్ ఉపాధ్యాయునికి నవంబర్ 10 వ తారీఖు వరకు చల్వాయి మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ఉంటుందని తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ఒక సైన్స్ ఉపాధ్యాయుడిని ఈ కార్యక్రమానికి పంపాలని ప్రధానోపాధ్యాయులకు డీఈఓ తెలిపారు. వివరాలకు 9912342270 సెల్ నెంబర్‌కు సంప్రదించవచ్చునని వారు పేర్కొన్నారు.

# మంగపేటలో పీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

## హాజరైన కాంగ్రేస్ నాయకులు

*మంగపేట నవంబర్08, ప్రభాతవార్త*

ప్రతీ క్షణం ప్రజల కోసం, ప్రతీ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ తెలంగానా ప్రజల గొంతుక తెలంగాణా రాష్ట్ర గుండె చప్పుడు టీపిసీసీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరీ ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగపేట మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దమ్మున్న నాయకుడని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, కేంద్రంలో మెధీ చేస్తున్న అవినీతిని ఎండగడుతున్నారని ఏవిధంగానైనా రేవంత్‌రెడ్డిని కట్టడి చేయాలని చూస్తున్నారని అది వారికి సాధ్యం కాదన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి నాయకుడు తెలంగాణాకు అవసరమన్నారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీని ఏవిధంగానైనా ఇబ్బందులకు గురి చేయాలని టిఆర్ఎస్ పార్టీ, బిజేపీలు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయని అయితే తెలంగాణాలో బిజేపీకి ఓటు బ్యాంకు కనిపించడం లేదని వ్యక్తులను బట్టే ఓట్లు పడుతున్నాయని గుమ్మడి సోమయ్య విమర్శించారు. మునుగోడులో కోట్లు ఖర్చు చేసిన టిఆర్ఎస్, బిజేపీ పార్టీలు ఏవిధంగా ప్రజా స్వామ్యాన్ని అపహస్యం చేసిందో దేశ ప్రజలందరూ చూశారని ఒక్క ఎన్నికకు రెండు పార్టీలు ఒక్కొక్కరూ 5వందల కోట్ల రూపాయల వరకు ఖర్చు చేశారని ఈవిధంగా ప్రజల నుండి డబ్బులను దోచుకుని ఎన్నికల్లో ఖర్చు చేయడానికి ఈవిధంగా ఖర్చు చేస్తున్నారని సోమయ్య ఆరోపించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీగొండ కాంతారావు, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మైబూబ్‌ఖాన్, ఉజ్వల్, మండల పార్టీ ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, కుర్సం రమేష్, కమలాపురం గ్రామ అధ్యక్షులు వేమా రవి, మండల సీనియర్ నాయకులు దామెర సారయ్య, కారుబోతుల నర్సయ్య, చిన్నపల్లి రాంబాబు, సున్నం కోటిరెడ్డి, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గాజ సమ్మయ్య, నైనారపు రాజు, మండల షోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేందర్‌బాబు తదితరులు పాల్గోన్నారు.




## రామప్పలో 2 డే కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం

**ప్రొఫెసర్ పాండురంగా రావు**

*వెంకటాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రసిద్దిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 వ తేదీలలో రెండు రోజులపాటు పాలంపేట ఆలయ సమీపంలో గల రైతు వేదికలో 2 డే కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రొఫెసర్ పాండు రంగారావు తెలిపారు. రామప్ప ఆలయ కట్టడాలను ఎలా సంరక్షించుకోవాలి, ఇతరులకు ఎలా అవగాహన కల్పించాలి అనే దానిపై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అనుభవం కలిగిన వారిచే రెండు రోజులు సెమినార్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సాయంత్రం హెరిటేజ్ వాక్, రామప్ప గుడి దర్శనం చేసుకోనున్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌లు ప్రొ. టి.రమేష్, ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, హైదరాబాద్ సర్కిల్ ఆర్కియాలజిస్ట్ సూపరిండెంట్, ఏఎస్ఐ డా.సుమిత్ కుమార్, కాకతీయ



## సంక్షేమ హాస్టల్లలోని సమస్యలు పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి**

*ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని సంక్షేమ హాస్టల్లలో నెలకొన్న సమస్లఉ పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి అన్నారు. ముఖ్య కార్యకర్తల సమావేశం గుగులోతు రమేష్ నాయక్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లు, కస్తూర్బా గాంధీ హాస్టల్ లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. విద్యార్థులకు మూడు నెలలుగా కాస్మోటిక్ చార్జీలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని, చలికాలంలో విద్యార్థులకు రెండు జతల దుప్పట్లు అందజేయాలని, ఓటర్ ఈటర్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. స్థానికంగా ఉండని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముస్రాఫ్, సాయి చరణ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.




## ములుగులో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ములుగు, నవంబర్ 8, ప్రభాతవార్త :*

టీపీసీసీ చీఫ్ రెవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ములుగులో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యకర్తల సమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి రేవంతన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్, నాయకులు జంపాల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కణతల నాగేందర్ రావు, గోపిదాసు, ఏడుకొండలు, చింత క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# నేడే కందిగిరి జాతర

## పాలకుల మాటలు నీటిమూటలేనా

## అభివృద్ధికి ఆమడదూరంలో కందిగిరి పర్వతం

## జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

**కురవి, నవంబర్ 08, ప్రభాతవార్త:** భక్తుల కోరిన కోర్కెలు తీర్చే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కందిగిరి జాతర ప్రతి సంవత్సరం కార్తీకపౌర్ణమి రోజున నిర్వహిస్తుంటారు. కాని ఈ సంవత్సరం చంద్రగ్రహణం కావడంతో కందిగిరి జాతరను బుధవారం నిర్వహిస్తున్నారు. ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో లీనమైతారు.

**స్థల పురాణం...**

పూర్వ కాలంలో సందుడు అనే మహర్షి తన శిష్యబృందంతో కందిగిరి పర్వత ప్రాంతంలో యజ్ఞయాగాదులు చేయడంతో ఈ ప్రాంతానికి కందికొండ అనే పేరు వచ్చిందని నానుడి. కందగిరి జాతరకు చేరుకోవడానికి కురవి మండల కేంద్రం నుండి 6 కిలోమీటర్లు కాలినడకన, వాహనాల ద్వారా ప్రయాణించి ఈ కందిగిరి పర్వతం చేరుకుని వెంకటేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామిలను దర్శించుకుంటారు. భక్తులు మెట్ల బాటతో పాటు పెద్ద పెద్ద బండరాళ్ల మధ్య నుండి 600 మీటర్ల ఎత్తు వరకు కాలిబాటన వెళ్లి అక్కడ గుట్టపై ఉన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం గుట్టపైకి చేరుకొని మార్గమధ్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో తన్మయించి పోతారు.

**పుష్కరిణిలో భక్తుల స్నానం....**

కాలినడకన భక్తులు గుట్టపై ఉన్న కొలనులో స్నానమాచరిస్తే భక్తుల సర్వరోగాలు పోతాయని నమ్మకంతో పవిత్ర స్నానమాచరిస్తారు. స్వామిని దర్శించుకోవడానికి వెళ్తారు. భక్తులు తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలో వనమూలికలను సేకరించి తమ స్వస్థలాలకు చేరుకుంటారు.

**మంత్రి కేటీఆర్ మాటలు నీటిమూటలేనా....**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 2007వ సంవత్సరంలో కందగిరి జాతరకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఇంతటి పురాతనమైన ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అక్టోబర్ 25, 2014న కందిగిరి ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు రూ.3 కోట్లు మంజూరు చేశారు. కాని కేటీఆర్ ఇచ్చిన హామి నేటికి కార్యరూపం దాల్చలేదు. కేటీఆర్ ప్రకటించిన రూ. 3 కోట్లతో కందిగిరి ప్రాంతం అభివృద్ధి



చెందుతుందని ఆశలు పెట్టుకున్నా ఆ ప్రాంతవాసుల ఆశలు అడియాశలయ్యారు. దీనికి తోడు 2018లో అప్పటి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కందిగిరి పర్వతానికి భక్తులు మెట్ల మార్గం ద్వారా చేరుకునేందుకు రూ. 1 కోటితో మంజూరు చేసి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో శంకుస్థాపన చేసినప్పటికి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కందగిరి ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

**జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ....**

మండలంలోని కందగిరి జాతర ఏర్పాట్లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాతర ఏర్పాట్లను పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా డీఎస్పీ పర్యవేక్షణలో 5 సీఐలు, 13 మంది ఎస్సైలు, 218 పోలీసు సిబ్బందితో జాతర బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు మాఫ్తీలో షీటీమ్స్ అందుబాటులో ఉంటారన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు నిర్ణయించిన వేలోనే వాహనాలను నడిపి భక్తులు సహకరించాలని కోరారు. ఆయన వెంట తొర్రూర్ డిఎస్పీ రఘు, కురవి ఎస్సై రామునాయక్, సీరోలు ఎస్సై లావుడ్యా నరేష్, సిబ్బంది మహిపాల్, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.





# మూడు నాళ్లకే ధ్వంసమైన బీటి రోడ్డు

## ఆదమరిస్తే..ప్రాణాలు హరి...

## అధికారుల పర్యవేక్షణ లోపం..ప్రయాణికులకు శాపం

## మరమ్మతుల కోసం డిమాండ్

**చిట్యాల, నవంబర్ 8, ప్రభాతవార్త**



చిట్యాల- మొగుళ్లపల్లి మండలాల మధ్య నిర్మించిన బిటీ రోడ్డు నిర్మాణం మూడు నాళ్లకే ముక్కలైంది. ప్రయాణికులు ఆదమరిస్తే ప్రాణాలు గాలిలో కలిసే ప్రమాదాలు జరుగుతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ వైఫల్యంతోనే బీటిరోడ్డు దుస్థితి ఇలా మారిందని ప్రయాణీకులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. దోషమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని రెండు మండలాల ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెలితే..చిట్యాల మండలకేంద్రం వరకు బీటి రోడ్డు నిర్మాణం కోసం కళ్లుకాయలు కాసేలా ప్రజలు ఎదురు చేశారు. పంచాయతీ శాఖలో ఉన్న రోడ్డు నిర్మాణంపై చాలకాలం నీలినీడలు అలుముకున్నాయి. అనంతరం ఆర్అండ్‌బి శాఖకు మార్చిన అనంతరం సుమారు 15కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.11కోట్ల నిధులను మంజూరు చేసింది. టెండర్ల అనంతరం ఓ గుత్తేదారుకు పనులు అప్పగించారు. పనులను ప్రారంభించిన గుత్తేదారు ఎట్టకేలకు పనులను పూర్తి చేశారు. జడల్‌పేట గ్రామ శివారు వద్ద ఉన్న కల్వర్టును వదిలి వేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల గుత్తేదారు పనుల్లో నాణ్యత పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి. రోడ్డును నిర్మించిన మూడు నాళ్లకే వెంకటరావుపల్లి(సి) మూలమలుపు వద్ద, నవాబుపేట బ్రిడ్జి కింద, మొగుళ్లపల్లి రైస్ మిల్లు వద్ద కల్వర్టులు పూర్తిగా కుంగిపోయి రోడ్డు ధ్వంసం అయిందని తెలిపారు. రోడ్డు ధ్వంసమై నెల రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా తీరు విమర్శలకు తావిస్తోంది. ఆదమర్చి ప్రయాణం చేస్తే ప్రయాణీకుల ప్రాణాలు హరి మనడం ఖాయమని చెబుతున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గుత్తేదారుకు వత్తాసుపలుకుతున్నారని ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని రెండు మండలాల ప్రజలు, ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై ఆర్అండ్‌బి అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

# దుగ్గొండిలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**దుగ్గొండి, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి.సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించే విధంగా చేస్తామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం లో ఓల్టేజి, హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెంపుదలలో లోపాలు ఉన్న తెలియపరచాలన్నారు. వినియోగదారుల మీటర్లు మార్చడం నూతన సరీ ్వసుల మంజూరు అదనపు లోడ్ క్రమబద్దీకరణ సర్వీస్ పేరు మార్పు తీసుకోవచ్చున్నారు. వాడకాని కన్నా ఎర్త్ మొత్తంతో గల బిల్లు కేటగిరి మార్పు సర్వీస్ రద్దు వాటికి సంబందించిన విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదను అందించవచ్చునని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సదానందం, ఏఈలు రాంమూర్తి, సురేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# యోగా షెడ్ల నిర్మాణంలో జిల్లా ముందంజ

## 'వార్త' కథనానికి కోఆర్డినేటర్ స్పందన

**గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త**



ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యోగా షెడ్ల నిర్మాణంలో మహబూబాబాద్ జిల్లానే ప్రథమస్థానంలో ఉందని ఆయుష్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వి.నిరంజని తెలిపారు. జిల్లాలో 10 చోట్ల యోగా షెడ్లు మంజూరు కాగా ఒకటి మినహా అన్ని షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వాటిని ప్రారంభించడానికి ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని ఆమె స్పష్టం చేసారు. గూడూరు హోమియో డిస్పెన్సరీకి అనుబంధంగా నిర్మించిన యోగాషెడ్డులో మిగిలి ఉన ్న పనులు పూర్తి చేసి ప్రారంభించడంలో చోటు చేసుకుంటున్న జాప్యంపై 'నిర్మించారు..వదిలేసారు' అన్న శీర్షికతో మంగళవారం 'వార్త' ప్రచురించిన కథనానికి కోఆర్డినేటర్ నిరంజని ఈ విధంగా స్పందించారు. జిల్లాలోని మన్నెగూడెంలో మాత్రమే కొన్ని కారణాల నేపథ్యంలో నిర్మాణం వెనుకంజలో ఉందని అన్నారు. గూడూరులో షెడ్డు నిర్మాణానికి చెందిన మిగులు పనులను వెంటనే పూర్తి చేయిస్తామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు కూడా ఇంకా జరగలేదన్నారు. యోగా కే ంద్రాలను ప్రారంభించిన తర్వాత శిక్షణనిచ్చేందుకు ఇన్ స్ట్రక్టర్ల నియామకానికి కొన్ని చోట్ల అభ్యర్థులను గుర్తించి ఉంచామన్నారు. శాఖా పరమైన కొన్ని సాంకేతిక సమస్యల నేపథ్యంలో యోగా షెడ్లను ప్రారంభించడంలో కొంత ఆలస ్యం జరుగుతుందని, త్వరలోనే ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి వాటిని ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా వ్యాప్తంగా హోమియో, ఆయుర్వేదిక్, యునాని వైద్యం గురించి గత కొంత కాలంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఆయుష్ విభాగం సేవలను సది ్వనియోగం చేసుకోవాలని డాక్టర్ నిరంజని కోరారు.

# ఆర్‌యుబి వెడల్పు తగ్గించవద్దు

## రంగాపురం వాసుల ఆందోళన

**కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని రంగాపురం గ్రామం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వెడల్పు తగ్గించి చేస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం ఆ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఈమేరకు కేసముద్రం-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై తెల్లబండతండా వద్ద రంగాపురం గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగాపురం గ్రామ సమీపంలో 79వ రైల్వే గేటు వద్ద చేపట్టిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెడల్పు తక్కువగా చేసి నిర్మిస్తున్నారని, ఇందుకు రెవెన్యూ అధికారుల సహకారం కూడా ఉందని ఆరోపించారు. ఆర్‌యుబిని ట్రాక్‌కు ఒక వైపున 12 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తూ గ్రామం ఉన్న వైపుకు మాత్రం 7.5 మీటర్ల వెడల్పుతోనే నిర్మిస్తున్నారని, ఆర్‌యుబి ఎత్తును కూడా తగ్గించారని ఆరోపించారు. మండలంలోని రంగాపురం గ్రామంతో పాటు చాలా గ్రామాలకు చెందిన వారు తాళ్లపూసపల్లి వైపు ట్రాక్ దాటేందుకు ఇది ప్రధాన మార్గమన్నారు. కేసముద్రం మార్కెట్‌యార్డుకు వెళ్లేందుకు కూడా ఆయా గ్రామాల వారు కూడా ఈ గేటు ద్వారానే వెళతారని తెలిపారు. అంబులెన్సులు, ధాన్యం రవాణా చేసే వాహనాలు, స్కూల్ బస్సులు కూడా ఈ గేటు ద్వారా నిత్యం వెళుతుంటాయన్నారు. ఈ క్రమంలో ఓపెన్ గేటును తొలిగించి ఆర్‌యుబి నిర్మాణం కొరకు రైల్వే అధికారులు సర్వే నిర్వహించారని, సర్వే సమయంలో ఆర్‌యుబిని పెద్దగా నిర్మించాలని గ్రామపంచాయతి తీర్మానం సైతం చేసి అధికారులకు అందజేసిందన్నారు. రెండు భారీ వాహనాలు ఒకే సారి వెళ్లే విధంగా ఆర్‌యుబిని నిరి ్మంచాలని సూచించామని, అయితే ఇప్పుడు ఇందుకు భిన ్నంగా నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. 12 మీటర్ల వెడల్పుతో ఆర్‌యుబిని నిర్మించాలని డిమాండ్ చేసారు. రాస్తారోకో కారణంగా ఈ రహదారిపై అరగంట పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారమందుకున్న ఎస్ఐ రమేష్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించి రాస్తారోకో విరమింపజేసారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ధరావత్ హర్య, కందునూరి మహేష్, కుణాకర్, అంకుష్, సూరయ్య, శ్రీనివాస్, చిన్న, రవి, స్వామి, శివాజీ, నరేష్, ద్వాలి, సువర్ణ, వాల్య, బాల్య పాల్గొన్నారు.



# ఘనంగా గురు నానక్ జయంతి వేడుకలు

### -పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరంలో మంగళవారం గురునానక్ జయంతి సందర్భంగా సిక్కులు వెంకట్రామ జంక్షన్ నుంచి పోచమ్మమైదానం



గుండా దేశాయ్‌పేట రోడ్డు వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి సిక్కు గురువైన గురునానక్ జన్మదినంను పెద్ద పండుగగా జరుపుకునే రోజుగా, ఈ పండుగను గురు నానక్ ప్రకాష్ ఉత్సవ్,



గురునానక్ దేవ్ జీ గుర్పురబ్ అని కూడా పిలుస్తారు. అత్యంత ఉన్నతమైన గురువులలో ఒకరైన గురునానక్ జయంతి ముఖ్యమైనదని వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 22వ డివిజన్ పరిధిలోని కే ఆర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జయంతి వేడుకలు సిక్కులు, మత గురువులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ సిక్కు మత స్థాపకుడైన గురునానక్ 1469లో పవిత్ర కార్తీక పౌర్ణమి రోజున జన్మించారని ప్రతి సంవత్సరం ఇదే రోజున ప్రపంచమంతటా ప్రత్యేక ప్రార్థనలతో ఈ పర్వదిన వేడుకగా జరుపు కుంటారన్నారు. ముఖ్యంగా గురునానక్ జయంతి రోజున గురుద్వారాల వద్ద వాలంటీర్లు ప్రత్యేక సమాజ భోజనం లంగర్ ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మత భోజనం వెనుక ఉన్న ఆలోచన ఏమి టంటే లింగం, కులం, వర్గం మతానికి సంబంధం లేకుండా ప్రతొ ఒక్కరికి సేవ, భక్తి భావంతో ఆహారం అందజేయడమే ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్లు బస్వరాజు కుమారస్వామి, ఆకుతోట రామ తేజస్విని శిరీష్, పీఏసీఎస్ ఛైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, సిక్కు మత గురువులు, సిక్కులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పట్వారీ మృత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిధులు

సంగెం, నవంబర్ 8, ప్రభాతవార్త

మాజీ పట్వారీ మృతి సంగెం మండలం గ్రామాల రైతులకు తీవ్ర దిగ్భ్రాంతిని కల్గించింది. గత ఉమ్మడి రాష్ట్రంలోని మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్‌టీఆర్ పాలనలో నెక్కొండ మండలం రెడ్ల వాడ గ్రామానికి చెందిన కర్మిండ్ల చొక్కారావు సంగెం మండల రెవెన్యూ శాఖలో పేస్కేల్ పై నూతన గ్రామ రెవెన్యూ అధికారిగా 1986లో మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టి 1997వరకు అధికారిగా పనిచేస్తూ అనంతరం, పదవీ విరమణ పొందారు. తీగరాజుపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా సేవలందిస్తూ పోస్టింగ్ లేని అదనపు గ్రామాల్లో కూడా పనిచేస్తూ రైతుల వారిగా పహాణీ కాలములో ఎలాంటి రిమార్కులు లేకుండా గ్రామ నక్షా, భూసర్వేరికార్డు ప్రకారంగా సెంటు భూమి దొర్లకుండా రైతులకు ఎలాంటి గొడవలు రాకుండా ఖాస్తు కాలంలో క్షుణ్ణంగా లిఖిస్తూ నిజాయితీగా తమ ఉద్యోగ కర్తవ్యాన్ని నెరవేరుస్తూ రైతుల ద్వారా రెవెన్యూశాఖలో ఉత్తమ రెవెన్యూ అధికారిగా మన్ననలు



పొందారు. రిటైర్‌మెంట్ అనంతరం తమ స్వగ్రామంలోనే వ్యవసాయం చేయిస్తుండేవారు. చొక్కారావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తమ నివాసంలో తుది శ్వాస విడిచారు. చొక్కారావు మృతితో రాష్ట్ర పంచాయితీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తమ ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారికి మనోధైర్యం కల్పించారు, వరంగల్ మాజీ మేజర్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, బీజేపి పార్టీ వరంగల్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, తదితర నాయకులు మంగళవారం మృత కుటుంబాన్ని కలిసి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పట్వారీ మృతితో తీగరాజుపల్లి గ్రామరైతులు దిగ్భ్రాంతికిలోనయ్యారు. రెడ్లవాడ స్థానిక సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్ కుమార్ రావు, పీఏసీఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు, స్థానిక ఎంపీటీసీ మాలోతు రవి, ప్రముఖ లాయర్ హర్షణ పల్లి రాజేశ్వర్ రావు, రెడ్లవాడ మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, మహబూనాయక్ తండా సర్పంచ్ పూర్ణ, తీగరాజుపల్లి సర్పంచ్ కరజుగుత్తరమాగోపాల్, ఎంపీటీసీ రంగరాజు నర్సింహస్వామి మాజీ ఎంపీపీ చొల్లేటివీరాచారి, నాయకులు రంగరాజు శ్యాం సుందర్ పటేల్ ఇటికాల లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ మైనాల చంద్రయ్య, ఇటికాల వీరయ్య, తదితర రైతులు మాజీ రెవెన్యూ అధికారులు తమ సంతాపాన్ని తెలిపారు.

## గ్రామీణ ఉపాధి హామీ చట్టం సభను విజయవంతం చేయండి

### -జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాముడు

ఎల్కతుర్తి,నవంబర్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు అనే అంశంపై హైదరాబాద్ రవీంద్ర భారతి సెమినార్‌ను నిర్వహిస్తున్న సందర్భంగా హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో పోస్టర్లు ఆవిష్కరించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాముతు ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులపై, ఉపాధిహామీ సమస్యలను పరిష్కరించి రోజుకు రూ.600 కూలి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కూలీలకు కనీస వేతనాలను సవరించి కేరళ ప్రభుత్వం ఉపాధి కూలీలకు చెల్లిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో



జరుగుతున్న ఈ సెమినార్ సభకు గ్రామీణ అభివృద్ధి పంచాయితీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి, కేరళ వామపక్ష ప్రభుత్వం కామ్రేడ్ ఎం.బి. రాజేష్ ఈ సెమినార్‌కు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశానికి వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు హాజరై జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంబల స్వరూప లోకినీ స్వరూప, డి. అరుణ, ఏ. మమత, జే. సరోజ, జీ.రాధ, ఎం. యాదగిరి, శ్రీను, ప్రభుకిరణ్, వెంకేష్, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధకార్తీక పౌర్ణమి మహోత్సవం ఏర్పాటు

ఎల్కతుర్తి,నవంబర్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో బౌద్ధగురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కామెర్ల లక్ష్మణ్ మండల కేంద్రంలో కార్తీక మాసం సందర్భంగా బుద్ధునికి ఘన నివాళులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్దుడి భిక్షులకు పౌర్ణమి రోజున ప్రార్థిస్తూ ప్రపంచం మొత్తం



సుఖశాంతులతో జీవించాలని ధర్మా న్ని ప్రజలు పాటిస్తే దు:ఖం నుంచి జయిస్తారని పౌర్ణమి ఆయన ప్రార్థనలో ప్రజలకు తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో రేణిగుంట్ల సాంబయ్య, కుక్కముడి రాజేష్ జంపాల కుమార్ సూరం నిరంజన్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.




## మత్తుపానియాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన పోలీసులు

ఎల్కతుర్తి,నవంబర్ 8, ప్రభాతవార్త



మండల కేంద్రంలో సీఐ శ్రీనివాస్ ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాటసారులకు ఆటో డ్రైవర్లకు గుట్కా అంబర్ ప్యాకెట్లు గంజాయిలాంటి ప్రమాదకరమైన వాటికి దూరంగా ఉండాలని వాహ నాలు నడిపేటప్పుడు మద్యం తాగకుండా హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా స్థానిక సీఐ శ్రీనివాస్ అన్నారు. వారు మాట్లాడుతూ యువత గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్‌తో పాటు ఎస్సై పరమేష్ ఎస్సై నర్సింహారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ కానిస్టేబుళ్లు, శంకర్ కుమారస్వామి, సంపత్, సురేందర్ సదానందం ఆటో డ్రైవర్ల బాటసారులున్నారు.

## గురు నానక్ జయంతి ర్యాలీలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో మంగళవారం సిక్కుమత స్థాపకుడైన గురునానక్ జయంతి సందర్భంగా సిక్కులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సిక్కు గురువు గురునానక్ జయంతి వేడుకల ర్యాలీలో పాల్గొనడం సంతోషకరమని గురునానక్ జన్మదినం లంగర్ భోజన దృశ్యం సిక్కు మతంలో ఎక్కువగా జరుపుకునే ఉత్సవాలు 10 మంది గురువుల వార్షికోత్సవాలకు సంబంధించనవేనని ఈ గురువులు సిక్కుల నమ్మకాలను రూపొందించడానికి ముఖ్య కారకులు గుర్పురాబ్ అని పిలువబడే వారి పుట్టినరోజులు ప్రార్థనలతో కూడిన వేడుకలుగా సిక్కులు జరుపుకుంటారని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో సిక్కు మత గురువులు, సిక్కులు దర్శన్ సింగ్, గోవింద్ సింగ్, రంజిత్ సింగ్, బల్వీర్ సింగ్, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ధర్మసాగర్, నవంబర్ 8, ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడు కలను ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు సందర్భంగా దేవుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని, అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే శక్తి యుక్తులను అందించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రొండి రాజు, జాలిగపు వనమాల సారయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, గ్రామశాఖ అధ్యక్షుడు జాలిగపు దుర్గయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఠాకూర్ ఉమా, అంకం రాజకుమారి, పాపిరెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, చాడ రాజిరెడ్డి, జాలిగపు లక్ష్మీ, కొంతం కొమురమ్మ, యామిని, స్వర్ణలత, మండల యూత్ అధ్యక్షులు గంగారపు శ్యామ్, గ్రామ యూత్ అధ్యక్షుడు కొలిపాక గణేష్, అజిత్, గాజే వెంకటేష్, ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా అధ్యక్షుడిగా మిన్నలాపురం జలందర్

బచ్చన్నపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల మండలి(ఎన్‌హెచ్‌ఆర్‌సి ) జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామానికి చెందిన మిన్నలాపురం జలందర్ జనగామ జిల్లా అధ్యక్షులుగా జాతీయ మానవ హక్కుల మండలి(ఎన్‌హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర అద్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు నియమక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నియామకమైన జిల్లా అధ్యక్షులు మిన్నాలపురం జలందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పచెప్పిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంపత్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర నాయకులు బాస మహేష్, దోలి శ్రీకాంత్, బుర్ర రమేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని జాతీయ, రాష్ట్ర నాయకుల ఆదేశానుసారం సంస్థ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మానవ హక్కులతో పాటు మానవత్వం పంచడం మానవ సంబందాలు మెరుగు పరుచుటకు అవినీతిని నిర్మూలించుటకు కృషి చేస్తానని తెలిపారు.



## 17న దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ శిబిరం

జనాగామ, నవంబర్ 8, ప్రభాతవార్త

తెలంగాణ సమగ్ర శిక్ష, హైదరాబాద్ ఏఎల్‌ఐఎంసీ ఆధ్వర్యంలో నవంబర్ 17న జనగామలో దివ్యాంగుల కొరకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరంలో వైద్యులు దివ్యాంగులను పరిక్షించి ఉపకరణాల అవసరమైన దివ్యాంగులను గుర్తించి వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేస్తారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు తీసుకొని రావాల్సిన ధృవపత్రాలు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, ఆధాయ ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు జిరాక్స్ కాపి, సరదం సర్టిఫికెట్(వైకల్యం 40శాతం కన్నా ఎక్కువగా ఉండాలి) సదరం సర్టిఫికేట్ లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికేట్ పొంది దానిపై మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులతో ధృవీకరించి తీసుకురావాలి. రెండు పాస్‌పోటోలు (వైకల్యం ఫోటోలో కనిపించే విధంగా ఉండాలి) ఈ శిబిరంలో 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులకు అర్హులన్నారు. ఈ శిబిరానికి దివ్యాంగులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడంతో పాటు వారి వెంట వచ్చిన వారికి సరైన రుజువులు చూపించిన పిదప బస్‌ఛార్జీలు చెల్లించడం జరుగుతుందన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లాలో అర్హులైన దివ్యాంగులందరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా మార్గ నిర్దేశం చేసి దివ్యాంగులైన విద్యార్థులను ఈ శిబిరానికి హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్యాంప్‌కు సంబందించిన వివరాల కొరకు జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బి.నరిసింహారావు, ఫోన్ నెంబర్ 9885159906ను స్పందించాలన్నారు.

## సైబర్ భద్రతపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

### బచ్చన్నపేట ఎస్ఐ నవీన్‌కుమార్

బచ్చన్నపేట, నవంబర్ 8, ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషి, డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సిఐ నాగబాబుల ఆదేశాల మేరకు సైబర్ భద్రత, జాతీయ భద్రత, రోడ్డుభద్రతలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రత జాతీయ భద్రత గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు ఆన్‌లైన్‌లో మోసాలు జరిగినప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తక్కువ ధరలో వస్తువులు, వాహనాలు అమ్మబడును ఎవరు చెప్పినా నమ్మవద్దన్నారు. మీ బ్యాంక్ ఖాతా పాన్ నెంబర్‌ను అప్‌డేట్ చేసుకొమ్మని వస్తే మీరు పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీ గెలుచుకున్నారని ఇలా అనేక రకాలుగా ప్రస్తుతం మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ మోసాల పట్ల మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఏదైన సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే 1930 కాల్ చేయాలని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, పోలీస్‌సిబ్బంది ఎండి. జమాలూద్దిన్, అనిల్‌వకుమార్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.




## రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటున్నది

### ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

### సీఎం కేసిఆర్ రైతు పక్షపాతి

వాల్మీడి, అయ్యంగారిపల్లె పాలకుర్తి:

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూనే అఖారు గింజను సైతం కొనే బాధ్యతను సీఎం కేసిఆర్ తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వం కాదన్న చేతులేత్తేసి మోసం చేసిన రైతు పక్షపాతిగా సీఎం



కేసిఆర్ రైతుల సంక్షేమం కోసం నిలబడ్డారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి ప్రాథమిక రైతు వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం వాల్మీడి, అయ్యంగారిపల్లె గ్రామాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి రైతులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇచ్చిన మహాత్ముడు సీఎం కేసిఆర్ అని రైతుబంధు, రైతుబీమా పథకాలు, దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

జనగామ, నవంబర్ 8, ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి వేడుకలు జనగామ జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగాయి. కార్తీక మాసం పర్వదినంలో శ్రీశ్రీశ్రీ జనగామ రేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి ఇంటర్నేషనల్ వైశాఖ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు విద్యాలయ నవీన్‌కుమార్‌గుప్తా ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా విశేష పుష్పాలంకరణ, ఒడిబియ్యం పండుగ కార్యక్రమాన్ని జరిపించారు. అలాగే పలు ఆలయాలలో భక్తులు ఉదయాన్నే లేచి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు.



## సొసైటి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### చైర్మన్ చీమలపాటి రవీందర్

రఘునాథపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని కుసుంబతండాలో కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్



మాట్లాడుతూ సొసైటి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతుల ఆర్థిక అభివృద్ధే సొసైటి లక్ష్యమన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ఏ గ్రేడ్ 2060 మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. సొసైటి పరిధిలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని దళారీల చేతుల్లో మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మూడు ధర్మ, డైరెక్టర్లు కావటి భాస్కర్ యాదవ్, చల్లా ధామోదర్‌రెడ్డి, ఇల్లందుల రవి, సర్పంచ్‌లు జక్కు రమేష్, కొమురెల్లితో పాటు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాదితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి

పాలకుర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త

అనారోగ్య సమస్యలతో బాదపడుతున్న బాదితులకు సీఎంఆర్‌ఎఫ్



వరంగల్ మారిందని, లక్షలాది మందికి కోట్లాది రూపాయల నిధులు అందుతున్నాయని అనేక మంది ప్రాణాలు కాపాడుతూ. వారికి ఆర్థికంగా సాయంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ పాలకుర్తి మండలంలోని 20 మందికి 7లక్షల 18500 రూపాయల చెక్కులను మంత్రి పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం సహాయక నిధి వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగంలో చట్టవిరుద్ధంలోకి వస్తాయి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం డిమాండ్

ఎల్కతుర్తి,నవంబర్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ జిల్లా అధ్యక్షుడు సాతూరి చంద్రమౌళి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై చిన్న చూపు చూస్తుందని అగ్ర కులాల్లో పేదలకు రిజర్వేషన్లపై ప్రతిపాదన సుప్రీం కోర్టు ఆదేశాలను జారీ చేయడం బాధాకరమన్నారు. కులాలపై కేంద్ర ప్రభుత్వం చిచ్చుపెట్టి కొట్లాటలు పెట్టియ్యడం బీజేపి నైజాం అని గతంలో రిజర్వేషన్లను ఎత్తివేయాలని అన్న సుప్రీం కోర్టు నేడు కులాలను విభజించి రిజర్వేషన్లుచేస్తున్నారన్నారు. దళితుల ఐక్యత వల్ల రిజర్వేషన్ల ప్రక్రియా వెనుకకు తీసుకొని అగ్రవర్ణాలకు కొమ్ము కాస్తు నేడు అగ్రవర్ణ కులాలకు 50 రిజర్వేషన్లు కల్పిండచడంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించడమే నని అన్నారు. రాబోయే రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఐక్యతతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ బీజేపి ప్రభుత్వం గద్దె దించుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# టిఆర్ఎస్ కనుకునూర్ మహిళ కమిటీ ఏర్పాటు

**-కనుకునూర్ అధ్యక్షురాలుగా పోడెం స్రవంతి**

*మహాముత్తారం, నవంబర్ 8, ప్రభాతవార్త*

టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు మమహుత్తారం మండలంలోని కనుకునూర్ టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా నియమించునుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి మంగళవారం తెలిపారు. గ్రామ అధ్యక్షురాలుగా పోడెం స్రవంతి, ఉపాధ్యక్షురాలుగా చెన్నూరి



రిజిత, చాట్ల సుశీల, ప్రధాన కార్యదర్శిగా సోమా శారధ, కార్యదర్శిగా చెన్నూరి రమ, కాక శకుంతల, కోశాధికారిగా చెన్నూరి సత్యవతి, చాట్ల అరుణ, ప్రచార కార్యదర్శిగా కావిరి బానక్క, చిడం సమ్మక్క, ,ఎన్నూరి బాణక్క, సంయుక్త కార్యదర్శిగా కాక జయ, ఆలెం చిట్టమ్మలను ఏకగ్రీవంగ సూా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్ కుడుముల లక్ష్మీ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చీకట్ల లింగయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు వావిల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మేడిపల్ల సతీష్, గ్రామ అధ్యక్షులు పాగే స్వర్ణలత, బెల్లంకొండ లక్ష్మీ భవాని, పెగడపల్లి గ్రామ శాఖ సుజాత, ఉపసర్పంచ్ వావిల్ల లక్ష్మీ, ముకులోత్ మోతిలాల్, రామగిరి దుర్గయ్య, వావిల్ల సుమన్, నరేష్, వినయ్, నగేష్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆలయ పున:నిర్మాణానికి విరాళం

*కాటారం, నవంబర్ 8, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి భక్తాంజనేయస్వామి దేవాలయ పునర్మిర్మాణానికి ఆదర్శ విద్యా సంస్థల అధినేత(ఛైర్మన్) జనగామ కరుణాకర్ రావు-లత దంపతులు రూ.51,000(రూ.51వేల రూపాయలు) విరాళం అందించారు. సదరు చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం అందజేశారు. ఆలయ పూజారి నాగరాజు శర్మ, ఆలయ అధ్యక్షుడు కొట్టె శంకయ్య, కమిటీ సభ్యులు మొగిలి, వెంకటస్వామి, ప్రభాకర్:, రాంచంద్రంలు కరుణాకర్ రావు దంపతులను శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.



# ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 53వ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమృత వర్షిణి వృద్దుల ఆశ్రమం, హెచ్ఎంఆర్‌డిఎస్ మానసిక వికలాంగుల విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రేస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు రాజన్న, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పొనగంటి శ్రీనివాస్, బౌతు రాజేష్, కంచర్ల సదానందం, కేతిరి సుభాష్, రమణాచారి, రాములు నాయక్, ఇజాజ్, రజనీకాంత్, మహేందర్, రమేష్, వెంకీయాదవ్, చరణ్, తోట రంజిత్, సతీష్ పాల్గోన్నారు.



# విద్యార్థుల కడుపు కొడుతున్న స్పెషల్ ఆఫీసర్‌లు

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేజిబివిల్లో స్పెషల్ ఆఫీసర్‌లు విద్యార్థుల కడుపుకొడుతున్నారని వైఎస్సార్‌టీపీ విద్యార్థి విభాగం జిల్లా అద్యక్షుడు కుసుమ రామక్రిష్ణ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో రామక్రిష్ణ మాట్లాడుతూ జిల్లాలోని కేజిబివిల్లో విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారం అందించాల్సి ఉండగా స్పెషల్ ఆఫీసర్‌లు విద్యార్థుల కడుపు కొడుతూ జేబులు నింపుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి 1000 వెచ్చిస్తుండగా విద్యార్థులకు సక్రమంగా తిండి పెట్టకుండా కడుపుమాడ్చుతున్నారని అన్నారు. ప్రతి రోజు భోజనంలో గుడ్డు, మెను ప్రకారం నాణ్యమైన కూరగాయలు, నెలలో రెండు వారాలు చికెన్, రెండు వారాలు మటన్ పెట్టాల్సి ఉండగా స్పెషల్ ఆఫీసర్‌లు బాహాటంగా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా అధికారులు స్పందించి విచారణ చేపట్టి విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యత కలిగిన భోజనంను అందించాలని రామక్రిష్ణ కోరారు.

# టిఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

**-మహిళా మండల అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ-సంపత్**

**-మల్లారం మహిళా విభాగం గ్రామ కమిటీ ఎన్నిక**

**-గ్రామ మహిళ అధ్యక్షురాలుగా పర్శవేని లక్ష్మీ**

*మల్హార్‌రావు, నవంబర్ 8, ప్రభాతవార్త*



టిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు పంతకాని చందక్రళ-సంపత్ అన్నారు. మంగళవారం మండలంలోని మల్లారం గ్రామ టిఆర్ఎస్ పార్టీ మహిళ గ్రామ కమిటీని మంథని నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షురాలుగా పర్శవేని లక్ష్మీ, ఉపాధ్యక్షురాలుగా చాట్లపెల్లి వనిత, కస్తూరి నిర్మల, ప్రధాన కార్యదర్శిగా మంథెన రమ్మ, కోశాధికారిగా మంథెన సమ్మక్క, సంయుక్త కార్యదర్శిగా బొడ్డు సునీత, ప్రచార కార్యదర్శిగా కట్టెకోల బుచ్చక్క, కార్యవర్గ సభ్యులుగా అవిర్నేని కల్పన, మంథని సుజాత, సరిత, రజిత, రేణుక, స్రవంతి తదితరులను నియమించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, సర్పంచ్ గోనె పద్మ, గ్రామశాఖ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిమ్మగూడెంలో బాధిత కుటుంబాలకు చేయూత

*మహాముత్తారం, నవంబర్ 8, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామ పంచాయతీలో ఇటీవల మరణించిన జాడీ బాణయ్య, తడండ్ల మధునయ్య రెండు కుటుంబాలకు మంథని నియోజకరవ్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు ఆర్థిక చేయేతనిచ్చినట్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం తెలిపారు. ఈమేరకు ఇరువురుకి 25కిలోల బియ్యం చొప్పున సహయం అందజేసినట్లు తెలిపారు. పరామర్శలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, నిమ్మగూడెం గ్రామశాఖ అధ్యక్షులు జాడీ రాజేష్, పిల్లి నాగయ్య, రాజేందర్, బౌతు రామయ్య, మహిళా అధ్యక్షురాలు జరుపుల రమ, సుజాత, స్వర్ణలత, ఈశ్వరమ్మ, నగేష్ పాల్గొన్నారు.

# పశువులకు ముద్ద చర్మ వ్యాధి నిర్మూలన వ్యాక్సిన్

*మహాముత్తారం, నవంబర్ 8, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామంలోని పశువులకు పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ముద్ద చర్మ వ్యాధి నిర్మూలన వ్యాక్సిన్‌ను వేసినట్లు పశువైద్యాధికారి డా.వెంకటేష్ మంగళవారం తెలిపారు. కావున గ్రామంలోని పశువులకు సంబంధిత రైతులు, ఇతరులు వ్యాక్సిన్‌ను వేపించాలని స్థానిక సర్పంచ్ కుడుముల లక్ష్మీ తెలిపారు. గ్రామంలో 575పశువులకు వ్యాక్సిన్‌ను వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీనివాస్, రమేష్, సారయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రహణంతో బోసిపోయిన బుగులోని జాతర

*రేగొండ, నవంబర్ 08, ప్రభాతవార్త*

చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం మండలంలోని తిరుమలగిరి బుగులోని జాతర బోసిపోయింది. ఐదు రోజుల పాటు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం చంద్రగ్రహణం మద్యాహ్నం 2.30 నిమిషాల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రభావం ఉండటంతో ఆలయ కమిటీ మంగళవారం దర్శనాలను నిలిపివేశారు. బుధవారం యదావిదిగా పూజలు, అభిషేకాలు, బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని జాతర ఛైర్మన్ కడారి జనార్ధన్, పురోహితులు కుర్మచలం వెంకటేశ్వర్లు తెలిపారు.



# నక్కజిత్తుల రాజకీయాలను మానుకోవాలి

*రేగొండ, నవంబర్ 08, ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నక్క జిత్తుల రాజకీయాలు మానుకోవాలని రేగొండ కాంగ్రేస్ పార్టీ అద్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య అన్నారు. టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని మండల కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారని, ఈ క్రమంలో టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి కార్యకర్తలు, నాయకులలో నూతన ఉత్సాహంను నింపి పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నారని అన్నారు. తెలంగాణలో 2024లో జరిగే ఎన్నికల్లో కాంగ్రేస్ అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. నాయకులు గండి తిరుపతి, కిష్టయ్య, బానోతు రవీందర్, తిరుపతి, మేకల బిక్షపతి, రమణయ్య, శ్రీరాముల రాజు, పాల్గోన్నారు.



# ప్రవేట్ సెక్యూరిటి గార్డులకు ఏరియర్స్ చెల్లింపు

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*




భూపాలపల్లి సింగరేణి పరిధిలో పనిచేస్తున్న ప్రవేట్ సెక్యూరిటి విభాగంలో పనిచేసు_న్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏరియర్స్‌ను ఇప్పించటం జరిగిందని కాకతీయ ప్రవేట్ సెక్యూరిటి వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షుడు జే కుమారస్వామి తెలిపారు. గత 16 మాసాలుగా పలు ప్రవేట్ సెక్యూరిటి గార్డు ఏజన్సీలలో పనిచేస్తున్న సుమారు 150 మంది ప్రవేట్ సెక్యూరిటి గార్డులకు ఏరియర్స్‌ను అందజేసేందుకు యూనియన్ కృషి చేసిందని వెల్లడించారు. ఏరియర్స్‌ను అందజేసేందుకు సహకరించిన సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్, సింగరేణి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ నాయకులు యు కుమార్, కనకరాజు, సాగర్, కే సతీష్, భరత్, రఘు, రాజేంద్రప్రసాద్‌లు పాల్గోన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉద్యాన పంటలలో అనుసరించాల్సిన పద్ధతులు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమల అధికారి సంజీవరావు**

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*



ఉద్యానవన పంటలలో అనుసరించాల్సిన పద్ధతులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల అధికారి డి సంజీవరావు మెలకువలను వివరించారు. ప్రధానంగా పండ్లతోటలు, సుగంధ ద్రవ్యాల పంటలు, కూరగాయల సాగు, పూల తోటలలో అనుసరించాల్సిన పద్ధతులను రైతులు పాటించి దిగుబడులను పెంచుకోవాలని సూచించారు.

**-పండ్ల తోటలు**....మామిడి తోటల్లో ఆశించే ఆకుమచ్చ, కొమ్మఎండు తెగుళ్ల నివారణకు లీటరు నీటికి 1 గ్రాము కార్బన్‌డిజిం కల్పి పిచికారి చేయాలి. బెరడు కాండం తొలిచే పురుగు నివారణకు రంధ్రాలలో ఉండే పురుగులను ఇనుప చువ్వలతో తీసివేసి డైక్లోరోపాస్ లేదా పెట్రోల్‌లో ముంచిన దూది పెట్టి రంధ్రాలను బంక మట్టితో మూసివేయాలి. చెదలు నివారణకై చెదును దులిపి మొదళ్లలో క్లోరిఫైరిఫాస్ బెట్టి కాండం మొదలులో నేల బాగా తడిచేలా పోయాలి. మామిడి చెట్లకు నీరు పెట్టడం ఆపివేయాలి. జామతోటల్లో తెల్ల సుడిదోమ నివారణకై లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల కల్పి పిచికారి చేయాలి. సపోట తోటల్లో మొగ్గ తొలిచే పురుగు, ఆకుగూడు అల్లే పురుగు ఉధృతి ఎక్కువగా కనిపిస్తుంది. వీటి నివారణకు గోలి పరిమాణం గల పిందెలపై టీటరు నీటికి 2 మిల్లి టీటర్లు కలిపి కొమ్మలు, చిగురులు, ఆకులు పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారి చేయాలి.

**-కూరగాయ పంటలలో**.....ఉల్లి పంటల్లో అవసరాన్ని బట్టి కలుపుతీసి, మట్టిని ఎగదోయాలి. 10 రోజులకోసారి నీటి తడులు అందించాలి. ఆకులపై ఉదారంగు మచ్చలు ఏర్పడితే ఎండిపోతే లీటరు నీటికి 3 గ్రాముల మాంకోజెల్ లేదా 2.5 గ్రాముల క్లోరోధయానిల్ కల్పి పిచికారి చేయాలి. బీట్‌రూట్ పంటలో విత్తనాలను వరుసలలో మొక్కల మద్య 8 నుండి 10 సెంటీమీటర్ల ఉండేలా విత్తుకోవాలి. మునగలో మొక్కలు 75 సెంటీమీటర్ల ఎత్తు పెరిగాక చివర్లను తుంచి వేయటం వలన ప్రక్క కొమ్మలు వచ్చి దిగుబడులు పెరుగుతాయి.

**-సుగంధ ద్రవ్యాల పంటలు**.......మిర్చి ఆలస్యంగా వేసినా మిరపనారుకు ప్రధాన పొలంలో నాట్లు పూర్తి చేయాలి. అవసరం బట్టి గొర్రు, గుంటుకతో అంతరకృషి చేసి కలుపు తీయాలి. ఎకరాకు 4 నుండి 5 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసి కాయతొలుచు పురుగులను నియంత్రించవచ్చు. గ్రీజు లేదా ఆముదం పూసిన 20 పసుపు రంగు అట్టలను అమర్చి తెల్లదోమల ఉనికిని కనిపెట్టాలి. సుంకర రకాలలలో 10 కిలోల పోటాష్, 100 కిలోల యూరియా సిఫారసు మేరకు వేసుకోవాలి. అవసరాన్ని బట్టి తడులివ్వాలి. పసుపు పంటల్లో పంట పెరుగుదల నెలలో తేమ సంరక్షణకు కలుపుతీతకు అంతర కృషి చేయాలి. రెండో భాగం ఎరువు వేసి వేపపిండితో కలిపి వేసుకోవాలి. దుంపకుళ్లు, దుంప ఈగ నివారణకై ముందస్తు జాగ్రత్త చర్యగా ఒక కిలో ట్రైకోడర్మ, కిలో సూడోమోనాస్ 200 కిలోల వేపపిండిలో కలిపి నేలలో తేమ ఉన్నప్పుడు మొక్కల మొదళ్లకు వేయాలి.అరటి తోటల్లో తల్లి మొక్కల చుట్టూ పిలకలను ఎప్పటికప్పుడు తీసివేయాలి. తోటల్లో కలుపు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసి అవసరాన్ని బట్టి నీటి తడులివ్వాలి. దానిమ్మ తోటల్లో కొత్తగా వచ్చిన చిగుళ్లపై బ్యాక్టీరియా శిలింద్రాలు తెగుళ్ల లక్షణాలు గమనిస్తే 10 లీటర్ల నీటికి 30 గ్రాముల ఆక్సీ క్లోరైడ్ మరియు 2.5 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ కలిపి పిచికారి చేయాలి. దానిమ్మలో కత్తిరింపులు చేసిన పంటకు సిఫారసు మేరకు ఎరువులు వేయాలి. కాపుకు వచ్చిన తోటల్లో ప్రతి మొక్కకు సాలీన 30-40 కిలోల పశువుల ఎరువులు, 625 గ్రాముల నత్రజని, 250 గ్రాములు బాస్వరం, 250 గ్రాముల పోటాషియం రెండు ధఫాలుగా మొదటి తడికి ముందు కాయ ఎదుగుదల దశలో వేయాలి. బాప్పాయిలో ఆకులపై గోదుమరంగు మచ్చలు ఏర్పడి ఆకులు పసుపు రంగుకు మారి రాలిపోతాయి. దాని నివారణకై లీటరు నీటికి 2.5 గ్రాముల మాంకోజెల్ లేదా 2 గ్రాముల క్లోరోధలోనిల్ కలిపి పక్షం రోజుల్లో రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

**-పూల తోటలు**......బంతిలో నీరు పెట్టిన మరుసటి రోజున పూలు కోయడం వల్ల ఎక్కువ కాలం పూలు తాజాగా ఉంటాయి. ఆకుమచ్చ నివారణకై లీటరు నీటికి 1 గ్రాము కార్బన్‌డిజం లేదా 2.5 గ్రాముల మాంకోజెబ్ కలిపి పిచికారి చేయాలి. గులాబిలో పూలు కావాల్సిన సమయాన్ని బట్టి సుమారుగా 42-45 రోజులకు కొమ్మలను కత్తిరించాలి. కత్తిరించిన వెంటనే బోర్డో పేస్టును పూయాలి.

## కేసిఆర్ హామీ నెరవేర్చాలి

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామని సీఎం కేసిఆర్ ప్రకటించిన హామీని నెరవేర్చాలని ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ నాగుల అరవింద్ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి పర్యటనలో భాగంగా కేసిఆర్ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన భూపాలపల్లిలో దినదినం అభివృద్ధి చెందుతూ జిల్లాగా రూపాంతరం చెందిందని, పాలిటెక్నిక్ కాలేజి లేనందున ఇక్కడి విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. విద్యారంగ అభివృద్ధి కోసం సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని లేని పక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆద్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.

## గోశాల నిర్మాణంకు విరాళం

*గణపురం, నవంబర్ 08, ప్రభాతవార్త*



గణపురం కోటగుల్ల ప్రాంగణంలో కోడూరు మల్లేశం జ్ఞాపకార్థం గోశాల ఏర్పాటు కోసం రూ.1.50 లక్షల విరాళంను అందజేశారు. కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయంలో గోశాల అదనపు గదుల నిర్మాణం కోసం పరకాలకు చెందిన లలిత నర్సింగ్‌హోం నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర్‌ప్రసాద్, డాక్టర్ లలితాదేవి, డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్, సుమతి, డాక్టర్ కోడూరి ప్రవీణ్‌కుమార్ దీపా దంపతులు విరాళంను నిర్వాహకులకు అందజేశారు. రాబోవు రోజులలో ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందజేస్తామని దాతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విరాళం అందజేసినందుకు కోటగుల్ల పరిరక్షణ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*

భూపాలపల్లి హెచ్‌ఎంఆర్‌డి పాఠశాల విద్యార్థులకు మంగళవారం మారెల్లి మమత 35వ జయంతిని పురస్కరించుకొని వారి తల్లిదండ్రులైన రాజేందర్-రమా దంపతులు మానసిక వికలాంగులకు 25 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కంకల రాజయ్య, రజిత, సామాజిక కార్యకర్తలు భీమనాదుని సత్యనారాయణ, షేర్‌కుమార్-సులోచన పాల్గొన్నారు.



## ఏఐటియుసిలో చేరిన కాంట్రాక్ట్ కార్మికులు

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి, సెక్యూరిటి, సానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్ ఆద్వర్యంలో ఏఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి కృషి చేస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా యూనియన్ ముందుండి పోరాటం చేసి వారి హక్కుల సాధనకు పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సోతుకు ప్రవీణ్, నాయకులు వేముల శ్రీకాంత్, రాజేందర్, దేవక్క, పవన్, సంపత్, నిర్మల, కవిత, రవి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వజినపల్లి గ్రామానికి చెందిన బండి విష్ణుకు రూ. 50 వేల చెక్‌ను మాజీ టిఆర్ఎస్ మండల అద్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, మాజీ పీఏసిఎస్ చైర్మన్ మందల విద్యాసాగర్‌రెడ్డి, సర్పంచ్ తాళ్లపల్లి స్వామి అందజేశారు. నాయకులు పింగిలి రవీందర్‌రెడ్డి, పినిగాని నర్సయ్య, పొన్నం శ్రీనివాస్, బండి సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఢిల్లీ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చలో ఢిల్లీ కార్యక్రమంను నవంబర్ 17న చేపడుతున్నందున ధర్నా కార్య క్రమంను విజయవంతం చేయాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి బ్రాంచీ ఉపాద్యక్షుడు అప్పాని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల్లో విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని, ప్రవేటీకరణను ఆపివేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో జరుగుతున్న కాంట్రాక్టీకరణ, ఔట్ సోర్సింగ్ విధానాన్ని వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు గని కార్మికులకు 11వ వేతన ఒప్పందంను త్వరిత గతిన పూర్తి చేయాలని, బొగ్గు పరిశ్రమలో నియమాకాలను కొనసాగించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు 8 గంటల పనివిధానంను కల్పించి హైపవర్ కమిటీ వేతానాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రత, పిఎఫ్, పెన్షన్ అమలు చేయాలని, అదే విధంగా వారి కుటుంబాలకు వైద్య సదూపాయం కల్పించాలని, పదవి విరమణ పొందిన కార్మికులకు వైద్య పరంగా కల్పిస్తున్న సీపిఆర్ఎంఎస్ పథకంలో గల లోపాలను సవరించి నగదు రహితంగా మార్చాలని కోరారు. కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ సేవలను మెరుగు పరచాలని, తదితర కార్మికుల డిమాండ్ల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమంను చేపట్టి పార్లమెంట్ భవన్ వద్ద చేపట్టిన ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలని అప్పాని శ్రీనివాస్ కోరారు. నాయకులు సుజేందర్, పాండ్రాల మల్లేష్, కడారి శంకర్, ఒరం లక్ష్మన్, దామోదర్‌రావు, తాండ్ర మొగిలి, నారాయణ, కొత్తూరి మల్లేష్, జనార్ధన్, మదుకర్ పాల్గొన్నారు.

# ఎర్రజెండాతో ఎరుపెక్కిన మానుకోట

**-హక్కుల సాధన కోసం కదం తొక్కిన కార్మికులు**
**-మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభమైన రాష్ట్ర మహసభలు**
**-దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడి ప్రభుత్వం**
**-సీడబ్ల్యూఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సుఖ్‌బీర్‌సింగ్**

*మహబూబాబాద్, నవంబర్ 08, ప్రభాతవార్త:*
వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కేంద్రంలోని బీజెపి నరేంద్రమోడి ప్రభుత్వం కాలరాస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని సీడబ్ల్యూఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సుఖ్‌బీర్‌సింగ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని రాజగోపాల్ ప్రాంగణంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ బీసీడబ్ల్యూఎఫ్(సీఐటీయూ) సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మూడో మహసభలను నిర్వహించారు. ముందుగా గాంధీపార్కు నుండి ఫాతీమా హైస్కూల్ సమీపాన ఏర్పాటు చేసిన సభ ప్రాంగణానికి కార్మిక లోకం ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ ఎత్తున కార్మికులు, కళాకారులు, మహిళలు ఆటపాటలతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వంగూరి రాములు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరోనా సమయంలో కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం ప్రజల ప్రాణాలను గాలికి వదిలివేసిందన్నారు. సోషలిస్టు దేశాలు, క్యూబాలాంటి దేశాలలో ప్రతిష్టాత్మకంగా కరోనాను ఎదుర్కొని ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల విధానాల వలన కార్మిక రంగం కుదేలవుతుందని కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పటికే ప్రైవేటీకరణ చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మోడి ప్రభుత్వం పెట్టుబడిదారి విధానానికి అనుకూలంగా ఉంటుందని గతంలో అనేక పోరాటాల ఫలితంగా 1926న కేంద్ర సమగ్ర చట్టాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్ పాత్ర దేశంలో ప్రతిఒక్కరికి తెలుసునన్నారు. కార్మిక కుటుంబాలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని హక్కుల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్దం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సభలో సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు సాయిబాబు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలడుగు భాస్కర్, బీసీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటం రాజు, రాష్ట్ర కార్యదర్శి మధు, జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్, కార్యదర్శి ఆకుల రాజు, శంకర్‌మేస్త్రి, సూర్నపు సోమయ్య, శ్రీశైలం, కోటెశ్వ ర్‌రావు, శ్రీనివాస్, రఘు, రాంమోహన్, ఉప్పలయ్య తదితరులున్నారు.



## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-పట్టణాధ్యక్షులు పోతురాజు రాజు**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 9, ప్రభాతవార్త:*
రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షులు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సోనియాగాంధీ నాయకత్వంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సహకారంతో రాహుల్‌గాంధీ భావి ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెన్నారెడ్డి మురళీధర్‌రెడ్డి, ప్రసాద్, మీసాల సురేష్, రాంచంద్రు తదితరులున్నారు.

**సుందరయ్యనగర్‌లో...**
జిల్లాకేంద్రంలోని సుందరయ్యనగర్, గుండ్లకుంట కాలనీల్లో పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ విద్యాలయ సమస్యలపై పోరాటం

**-టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:*
జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలకు సిద్దం కావాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో తరగతులను 8 నుంచి 12కు పెంచిన ప్రభుత్వం అందుకు తగిన సదుపాయాలు కల్పించడంలేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అతితక్కువ వేతనంతో ఉపాధ్యాయులను వెట్టిచాకిరి చేయిస్తున్నారని దుయ్యబట్టారు. వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్‌లను నియమించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15,16 తేదీల్లో ఆయా పాఠశాలల ముందు నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బల్లాష్టి రమేష్, రాచకొండ ఉపేందర్, ఎస్. విద్యాసాగర్, ఎ. గోవర్ధన్, వై. యాకయ్య, కోడెం శ్రీని వాస్, డి. మోహన్, జి. మురళి, కె. యుగేందర్, శ్రీనివాస్, నాగముణి తదితరులున్నారు.



## వ్యాపార రంగంలో రాణించాలి

*మరిపెడ, నవంబర్ 9, ప్రభాతవార్త:*
ప్రభుత్వ ఉద్యోగాల కొరకు యువత ఎదురుచూస్తూ తమ జీవితాలను, సమయాన్ని వృథా చేయకుండా సొంత వ్యాపారాలు నిర్వహించుకోని రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన కూరగాయాల మార్కెట్‌లో డ్రా పద్దతి ద్వారా దుకాణాలు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇతరులపై ఆధారపడకుండా స్వయం కృషితో ఎదగాలని ఆకాంక్షించారు. చిరు వ్యాపారస్తులు ప్రభుత్వం కల్పిస్తున్న రుణ సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, వైస్ చైర్మన్ ఎం. బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కురవి, నవంబర్ 08, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎనముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు నారాయణ రాజేందర్‌కుమార్, వద్దుల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తన దైవంగా భావిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి వీరభద్రంగౌడ్, గొల్లపల్లి రజనీకాంత్, జనార్దన్‌రెడ్డి, వీరభద్రం, వీరన్న, మోహన్‌రావు, శ్యామల శ్రీనివాస్, బాదె వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి ఎద్దడిని తీర్చడం కోసమే పైపులైన్ ఏర్పాటు

**-మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 08, ప్రభాతవార్త:*
ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకే మంచినీటి పైపులైన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో 11, 32 నూతన మంచినీటి పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రోడ్డు సమీపాన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరోచోటకు మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, వార్డు కౌన్సిలర్లు కర్పూరపు పద్మ, గుగులోతు బాలునాయక్, బి. ఉపేందర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులున్నారు.



# ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుక

*నెల్లికుదురు,నవంబర్ 8,ప్రభాతవార్త*

తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకను మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు స్వీట్లు పంపిణీ చేసి,కాంగ్రేస్‌పార్టీ నాయకుల కోలహాల మద్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి మౌనేందర్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సల్గు పూర్ణచందర్,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,పులి వెంకన్న,సలుగు బ్రాహ్మయ్య,అరుణ్‌కుమార్,వార్డు సభ్యులు పులి శ్రీనివాస్,రత్నపురం యాకయ్య,ఎచ్ మల్లేష్,ఆకుల నాగన్న, ఆకుల



కొంరయ్య,సట్ల యాకయ్య,గుగులోతు కిషన్ నాయకులు శంకర్, శ్యామ్, సోమయ్య,పాము వెంకన్న,వరిపెల్లి యాకయ్య,మామిడాల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.అదే విదంగా మండలంలోని చిన్ననాగారం గ్రామం లో మండల కాంగ్రేస్ అధ్యక్షులు బైరు అశోక్ ఆధ్వర్యంలో జన్మధిన కేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు తుమ్మడపెల్లి సతీష్,1వ వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్,మండల కార్యదర్శి చెడుపాక వెంకన్న,పెదగాని వెంకన్న,పోలోజు బాబు,బైరు యాదగిరి ,యువజన నాయకులు బైరు వేణు,కొయ్యేడి రణధీర్,బైరు రాజేష్,పోలోజు నరేష్,సీనియర్ నాయకులు బైరు వెంకటయ్య,బొమ్మెర లచ్చయ్య,బత్తిని రాములు,చెడుపాక శేఖర్,మునిగంటి దర్గయ్య,చెడుపాక నర్సయ్య, వెంకన్న,వెంకటేశ్వర్లు,గుగులోతు మంగాలతోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో.........**

నర్సింహులపేట : మండలంలోని జయపురం గ్రామంలో టిపిసిసి రాష్ట్ర



అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మధిన వేడుకను ఘనంగా నిర్వహించి,వృద్దులకు దుప్పట్లు,పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నెలకూర్తి చంద్రారెడ్డి,రవినాయక్,నరేష్,ఎండి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.




## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

*నర్సింహులపేట,నవంబర్ 8,ప్రభాతవార్త*

మండలంలోని ఎరువుల షాపు డీలర్లు పురుగుమందులు,ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ అన్నారు .మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండలంలోని పురుగుమందులు,ఎరువుల విక్రయ డీలర్లు రైతులకు విక్రయించేటప్పుటు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని,ప్రతి షాపుముందు స్టాక్‌బోర్డు,ధరల పట్టికను నమోదు చేయాలని సూచించారు. వీటిలో వేటిని నిర్లక్ష్యం చేసిన సంబందిత షాపులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారించారు.



# సరిహద్దుల్లో చంద్రగ్రహణం

**-గ్రహాన్ని వీక్షించిన కోట్లాదిమంది ప్రజానీకం**

**-ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసినా ప్రజలు**

**-సరిహద్దును దాటుతున్న చంద్రుడు**

**-రాత్రి 8 గంటలకు ఏజెన్సీలోకి ప్రవేశించనున్న వైనం**

**-గ్రహణం కారణంగా మూతబడిన ఆలయాలు**

**-నిలిచిన కార్తీకమాసం పూజలు**

**-రాత్రి 9 గంటలకు గ్రహణం వీడెను**

**-పులకరించనున్న పున్నమి వెన్నెల**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

చంద్రగ్రహణం మంగళవారం మధ్యాహ్నం నుండి రాత్రి 7.30 వరకు జరుగుతుందని దేశప్రజలకు తెలియడంతో ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. ఖగోళ శాస్త్రజ్ఞులు చంద్రగ్రహణం సమయాన్ని బయటకు వెళ్ళడించారు. మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటలకు గ్రహణం ప్రారంభమవుతుందని, 6.30 గంటలకు 75 కనిపిస్తుందని, ఆ తరువాత గంట సమయానికి సంపూర్ణ చంద్రగ్రహణం కనిపిస్తుందని వెళ్ళడించారు. దీంతో ఖగోళ శాస్త్రజ్ఞుల కథనం ప్రకారం ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లోకి 6.50 నిమిషాలకు చేరుకుంది. అప్పటికే పున్నమి వెన్నెల వలే చంద్రుడు ప్రకాశిస్తున్నాడు. పలు రాష్ట్రాలకు చెందిన కోట్లాది మంది ప్రజలు ఎక్స్‌రేలు, బయోస్కోపుల ద్వారా గ్రహణాన్ని తిలకించసాగారు. రాత్రి 8 గంటలను సంపూర్ణ చంద్రగ్రహణం జరిగి సరిహద్దు రేఖను దాటిన చంద్రుడు సంపూర్ణంగా చంద్రుడు ప్రకాశిస్తాడని ఈ క్రమంలో పున్నమి వెన్నెల ఆకాశంలో వెలువరిస్తుందని తెలిపారు. దీంతో మరో గంట సమయానికి ఏజెన్సీలోకి చంద్రుడు రావడం ఖాయమని వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రజలంతా రాత్రి అయినప్పటికి ఆకాశం వైపు చూస్తున్నారు. పున్నమి వెన్నెలతో ఆకాశమంతా మెరిసిపోతుంది. చంద్రగ్రహణం మూలంగా ఆలయాలు మూతబడ్డాయి. కార్తీకమాసం పూజలు కూడా నిలిపివేశారు. పవిత్ర స్నానాలు చేసి ప్రజలంతా పున్నమి వెన్నెల్లో అందమైన చంద్రుడిని చూసి మురిసి పోతున్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి మైక్‌సెట్ బహుకరణ

*మంగపేట నవంబర్08, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న



శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి గ్రామ వాస్తవ్యులు వత్సవాయి రామచ ద్రరాజు, విజయలక్ష్మి దంపతులు స్వామి వారి ఆలయానికి మైక్‌సెట్‌ను మంగళవారం బహుకరించారు. దీనికి మంగపేట ఎస్ఐతాహెర్‌బాబా చేతుల మీదుగా ఆలయ కమిటీ నిర్మాణ వ్యవస్థాపకులు పబ్బోజు సత్యనారాయణ చారీకి అందించారు. పీఏసీఎస్ డైరెక్టర్ శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, కమలాపురం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్‌లు హాజరైనారు.

అనంతరం సత్యనారాయణ ఎస్ఐ తాహేర్‌బాబా, దాతలు రామచంద్రరాజు దంపతులను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీఓ శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రేటరి చల్లగురుగుల తిరుపతి, వంగర సుధాకర్, కాసర్ల చంద్రం, తలారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో గాయాల పాలవుతున్న పర్యాటకులు

**రామప్ప గేటు ఎత్తులేక తలకు గాయాలు**

**గేటు ఎత్తు పెంచాలని పర్యాటకుల విజ్ఞప్తి**

**జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరుతున్న ప్రజలు**

*వెంకటాపూర్, నవంబర్ 8, ప్రభాతవార్త :*

ప్రపంచ ప్రఖ్యాతిగాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి వచ్చే ప్రపంచ పర్యాటకులు, భక్తులకు రామప్ప గేటు కారణంగా గాయాలపాలవుతున్నారు. రామప్ప దేవాలయానికి వచ్చే వారు రామప్ప దేవాలయానికి వెళ్లే ప్రధాన ప్రవేశ ద్వారం (గేటు వద్ద) ఎత్తుగా లేకపోవడంతో తలకు దెబ్బలు తగిలి ఇబ్బందులపాలవుతున్నారు. భారతదేశం నలుమూలల నుండే గాక ప్రపంచ దేశాల నుండి రామప్ప దేవాలయాన్ని చూడటానికి వస్తున్నారు. యునెస్కో గుర్తింపు పొందాక పర్యాటకుల తాకిడి ఎక్కువైంది. అయితే గేటు కేవలం నాలుగున్నర ఫీట్లు మాత్రమే ఎత్తు ఉన్న గేటు దేశవిదేశాల నుండి వచ్చే ఎత్తైన వారికి ఇబ్బందికరంగా ఉంటుంది. గత ఆదివారం చెన్నైకి చెందిన కుటుంబ సభ్యులు దేవాలయాన్ని చూడటానికి రాగా గేటు తలకి తగిలి గాయాలపాలయ్యాడు. గేటు ఎత్తు పెంచాలని పర్యాటకులు, భక్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఈ విషయంలో ములుగు జిల్లా కలెక్టర్ చొరవ చూపి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుగుతున్నారు



## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి ఆదేశాల మేరకు ఈ వేడుక నిర్వహించినట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త*

గూడూరులోని ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన బత్తుల సాంబయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో రూ.3వేల నగదు, 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జ్వాలా తోరణం..నదీ స్నానం

## పున్నమి వేళ భక్తుల సందడి

*గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గూడూరులోని సనాతన శివాలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక వేడుకలు సోమవారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. చంద్రగ్రహణం కారణంగా పౌర్ణమి రోజు కాకుండా చతుర్దశి వేళ కార్తీక దీపోత్సవం, శివపార్వతుల కళ్యాణం, జ్వాలాతోరణ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు దీపోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పులకించి పోయారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జ్వాలాతోరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా అర్చకుల వేదమంత్రాల మధ్య కమిటి ప్రతినిధులు తోరణాన్ని జ్వలింపజేసారు. శివపార్వతుల విగ్రహాలను పల్లకిలో గుడి చుట్టు ప్రదక్షిణ చేయించి రగులుతున్న జ్వాలా తోరణం కింది నుండి తీసుకుపోగా భక్తులు కూడా శివనామస్మరణ చేస్తూ అనుసరించారు. జ్వాలాతోరణం కింది నుండి దాటడానికి పోటీ పడ్డారు. అర్ధరాత్రితో ఈ వేడుకలు ముగియగా మంగళవారం వేకువజామునే భక్తులు పట్టణ శివారులోని పాకాల వాగులో నదీస్నానం ఆచరించి దీపాలను వెలిగించారు. సైకత శివలింగాన్ని తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివలింగాన్ని వాగులో నిమజ్జనం చేసారు. గంగా హారతి సమర్పించి వాగులో దీపాలను వదిలారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. ఈ వేడుకలతో కార్తీకమాసోత్సవాలలో ప్రధాన ఘట్టం పూర్తయిపోయింది. ఇదిలా ఉండగా చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం పూజల అనంతరం గూడూరులోని శివాలయం, శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం, షిరిడి సాయిబాబా మందిరాలను మూసి వేసారు.



# గూడూరులో రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుక

*గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త*

టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంతరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. పార్టీలోని రెండు వర్గాలు పోటా పోటీగా ఈ వేడుకను నిర్వహించాయి. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామిల ఆధ్వర్యంలో బర్త్‌డే కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు చంటి స్వామి, అమరేందర్‌రెడ్డి, యాకుబ్‌పాషా, శ్రీపాల్‌రెడ్డి, రసూల్, శివరాత్రి సంపత్, కన్నెబోయిన వెంకన్న, కొమ్మాలు, యాదగిరి, శ్రీనివాస్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. మరో వర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గూడూరు బ్లాక్‌కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరస్వామిలు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. మండలయూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, చిట్లె శ్రీనివాస్, పూజారి శంకర్, హెచ్చు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా యూత్ కాం గ్రెస్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి ఆదేశాల మేరకు ఈ వేడుక నిర్వహించినట్లు తెలిపారు.



# సమ్మయ్యగౌడ్‌కు సన్మానం

*కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త*

గోపా డివిజన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన చిలువేరు సమ్మయ్యగౌడ్‌ను మండల గోపాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్వాయిపాపన్న విగ్రహం ఏర్పాటుకు, ప్రతి సొసైటీకి 5 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయింపుకు ప్రభుత్వంతో పోరాడి సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపా జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్, సలహాదారు మోడెం రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ గౌడజాతి బిడ్డలందరూ ఏకంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు దానిని సంఘటితంగా ఎదుర్కోవాలని కోరారు. పేద గౌడ కుటుంబాల వారికి గోపా సాయం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా మండల అధ్యక్షుడు కూటికంటి మధు, గడ్డం యాకమూర్తి, పెదగాని వెంకటేశ్వర్లు, కదిర ప్రకాష్, రడం వెంకన్న, మోడెం రాజు, చిర్రగోని యాకమూర్తి, ఉమ్మగాని ప్రభాకర్, రాజశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగఫలం పోడుభూములకు నిదర్శనం

## : పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు సంధ్య

*కొత్తగూడ నవంబర్ 8 ప్రభాతవార్త*

అమరవీరుల త్యాగఫలం పోడు భూములకు నిదర్శనం అని పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు సంధ్య అన్నారు.సోమవారం రాత్రి మండలకేంద్రంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆమరవీరుల స్మారక సభలో భాగంగా 800 కార్యకర్తలతో భారీ ర్యాలీతో పాలడగు కృష్ణ,పేరాల సుదర్శన్ స్తూపాలకు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.పాలడుగు కృష్ణ 50వ స్మారక బహిరంగ సభలో సంధ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ ఏజెన్సీలో పేద ప్రజలు సాగుచేసుకుంటున్న భూములు లాక్కుంటున్నారని అన్నారు.పేద ప్రజల ఉసురుపోసుకున్న ఏ ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు.కామ్రేడ్ పాలడుగు కృష్ణ ఏజెన్సీలోని పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో త్యాగం చేశారని,ఏజెన్సీ ప్రజలు మూడు పూటలు తిండి తిన్నారంటే అది విప్లవ పార్టీల చలవే అని అన్నారు.పోరాడుతేనే పోడుభూములు దక్కుతాయని అన్నారు.భూమికోసం భుక్తి కోసం పోరాటాలు చేసే రోజులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌని ఐలయ్య,బూర్క వెంకటయ్య,ఆగబోయిన నర్సక్క,సురేందర్,శ్రీశైలం,యాప వెంకన్న,యాదగిరి యుగేందర్, మంగన్న, గుగులోతు హచ్చ,బూర్క బుచ్చిరాములు,సమ్మక్క వివిద గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.








# కేసముద్రంలో రేవంత్‌రెడ్డి బర్త్‌డే వేడుక

*కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త*

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు



పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగే కల్చర్ ఫెస్ట్‌లో పాల్గొనేందుకు ఎంపికైన కోమటిపల్లి పాతతండాకు చెందిన ఇస్లావత్ జాహ్నవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు గుగులోతు దస్రు, మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, నాయకులు నాగేశ్వర్‌రావు, నాగరాజు, వెంకటేశ్వర్లు, ఇస్లావత్ చందు, బానోతు బాలు, సారయ్య, అయూబ్‌ఖాన్, సత్యానందం, వసంతరావులతో పాటు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త*

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ తిరుపతి కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులు సెల్‌ఫోన్ల




వినియోగంపై తల్లిద oడ్రులు ధృష్టి సారించాలన్నారు. ఇంటర్‌నెట్‌లో జరుగుతున్న మోసాలు, వాటి నుండి రక్షించుకోవాల్సిన మెళుకువల గురించి ఎస్ఐ వివరించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఆన్‌లైన్ మోసాలను పసిగడుతూ వ్యవహరించాలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి 1930 హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్‌క్రైం నివారణ ఎక్స్‌ఫర్ట్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, కళాశాల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్నల చోరీ కేసులో అరెస్టు

*కేసముద్రం, నవంబర్ 8, ప్రభాతవార్త*

మండలంల్నోఇ పెనుగొండ గ్రామంలో రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలను దొంగిలించిన కేసులో ముగ్గురిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. గ్రామానికి చెందిన ముదిగిరి కృష్ణకు చెందిన మొక్కజొన్నలు పెనుగొండ నుండి బ్రాహ్మణపల్లి వెళ్లే దారిలో ఆరబోయగా వాటిలో కొన్నింటిని దొంగిలించినట్లుగా గుర్తించిన రైతు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న క్రమంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ట్రాక్టర్‌లో తరలిస్తున్న మొక్కజొన్నలను పట్టుకొని చోరీకి పాల్పడిన వాసం శ్రీకాంత్, వాసం మహేష్, ముయ్యబోయిన ప్రవీణ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# సర్వాంగా సుందరంగా వల్మీడి రామాలయం

## రూ.6 కోట్లతో వల్మిడి దేవాలయానికి కొత్త శోభ

## ఆధ్యాత్మిక కారిడార్‌గా వల్మీడి, పాలకుర్తి, బమ్మెర

## వల్మీడి దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి- జనాగమ జిల్లా**

సర్వాంగ సుందరంగా పాలకుర్తి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నాను రూ.38.50 కోట్లతో వల్మీడి, పాలకుర్తి, బమ్మెర ఆధ్యాత్మిక కారిడార్ నిర్మాణపు పనులు వేగవంగా పూర్తికావస్తున్నాయి. అందులో వలీ మ్రిడి రామాలయ అభివృద్ధికి రూ. ఆరు కోట్ల ఖర్చు చేస్తునాం. మరిన్ని నిధులు తేవడానికి సిద్దంగా ఉన్నాను. పాలకుర్తి నుంచి అన్ని ప్రాంతాలకు డబుల్ రోడ్లు వేస్తునాన్నరు. వల్మీడి, పాలకుర్తి, బమ్మెర దేవాలయాల్లో అన్ని హంగులతో కాటేజిలు, కళ్యాణ మండపాలు మెట్లదారులు నిర్మించబోతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వల్మీడి దేవాలయాన్ని మంత్రి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబందిత అధికారులు, కాంట్రాక్టర్లకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వల్మిడి పాలకుర్తి, బమ్మెర దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసిఆర్ ఎనలేని సహకారం అందిస్తున్నారన్నారు. సీఎం కేసిఆర్ స్వయంగా సందర్శించి ఈ ప్రాంతంపై మమకారంతో అభివృద్ధికి నడూం భిగించారు. పాలకుర్తి దేవాలయానికి రూ.16.50కోట్లు, వల్మీడికి రూ. ఆరుకోట్లు, బమ్మెరకు 16 కోట్లు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి చెప్పారు. వల్మిడి, పాలకుర్తి, బమ్మెర దేవాలయాల్లో అన్ని హంగులతో కాటేజీలు, కళ్యాణమండపాలు, మెట్లదారులు, గాలిగోపురాలు, మంచినీటి వసతి, స్నానగట్టాలు, క్యూలైనట్ల ఏర్పాట్లు వంటి సకల సదుపాయాలను కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు.

# గౌడ సోదరుల అభ్యర్థన మేరకు సంప్రదాయ కల్లు రుచి చూసిన మంత్రి ఎర్రబెల్లి



**జనగామ, నవంబర్ 8, ప్రభాతవార్త**

రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జనగామ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం వల్మీడి గ్రామంలో రామాలయ ప్రగతి పనులను పరిశీలించి తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో గీత కార్మికులు తారసపడ్డారు. మంత్రి ఎర్రబెల్లి వారి మండవ వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కల్లు బాగా పారుతోందా? లాభసాటిగా ఉంటోందా? పెన్షన్లు, బీమాలు, అందుతున్నాయా? అంటు ఆరా తీశారు. ఇదే సమయంలో మంత్రిని తమ కల్లు తాగాల్సిందిగా గౌడ సోదరులు కోరారు. తమ సంప్రదాయ కల్లును తాగి రుచి చూడాలని అభ్యర్థించారు. దీంతో గీత కార్మికుల మనోభావాలను గౌరవిస్తూ, మంత్రి ఎర్రబెల్లికి కల్లును సేవించి తమ సంతోషాన్ని గీత కార్మికులతో పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసిఆర్ గీత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఆ పథకాల ఫలాలు అందిరికి అందాలన్నదే సీఎం కేసిఆర్ అభిమతమమని తెలిపారు. దీంతో అక్కడున్న వాళ్లంతా ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి సాయం

**గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త**

తాను పని చేస్తున్న గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటంబాల వారికి ఆర్థికసాయమందించిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన మానవత్వాన్ని చాటుకున్నాడు. మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న వాంకుడోతు గోపినాథ్ సామాజిక భాధ్యతను ప్రదర్శించాడు. ఆ గ్రామంలో ఇటీవల వేరువేరు కారణాల నేపథ్యంలో మృతి చెందిన ఎట్టి సారయ్య, పెనుక మౌనిక కుటుంబ సభ్యులను పరామర్శించిన గోపినాథ్ వారికి రూ.1000 చొప్పున తన వేతనం నుండి అందజేసారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

# పాఠశాల ఫర్నిచర్ ఎస్ఎంసీ చైర్మన్ ఇంట్లో ప్రత్యక్షం

## ఇదేంటి అంటున్న సర్పంచ్, గ్రామస్తులు

**నల్లబెల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త**

మన బడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కొత్త భవనాల ఏర్పాటు అనేక సౌకర్యాలు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మండలంలోని గుండ్లపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఇటీవల మన బడి కార్యక్రమంలో ఎంపికై నూతన భవన ఏర్పాటుకు పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రాంగణంలో ఉన్న టేకు చెట్లును తొలగించిన ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్ టేకు దుంగలతో పాటు పాఠశాలలోని కూల్చిన భవనాలకు సంబందించిన కిటికీలు, దర్వాజలకు సంబందించిన ఫర్నిచర్‌ను తనకు ఇంటికి తరళించుకున్నట్లు స్థానిక సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు ఇదేం పని అని ఆరోపిస్తున్నారు. పాఠశాలలోని ఒక గదిలో సంబందిత సామాగ్రిని భద్రపరచాలే తప్పా బయటకు ఎలా పంపిస్తారని వారు సంబందిత అధికారులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సూటి ప్రశ్న వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు సంబందించిన టేకు దుంగలు, కిటికీలు, దర్వాజలు తలుపులను వెంటనే పాఠశాలలోని ఒక గదిలో భద్రపరచాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడుతామని వారు పేర్కొన్నారు.

### భద్రత కోసమే ఇలా చేశాం: ప్రధానోపాధ్యాయుడు మోర్యా...

ఇటీవల మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన గుండ్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలోని భవనాలు శిథిలావస్థకు చేరుకోవడం ఆ భవనం స్థానంలో నూతన భవనం మంజూరి కాగా పాత భవనాలు తొలగించిన సమయంలో వాటికి సంబందించిన ఫర్నిచర్, నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అడ్డుగా ఉన్న టేకు చెట్లును తొలగించి ఆ టేకు దుంగలను, ఫర్నిచర్‌ను పాఠశాల ప్రాంగణంలో భద్రత ఉండకపోవడం చేతనే స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్ ఇంట్లో భద్రపరిచామే తప్పా ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని ప్రధానోపాధ్యాయులు మోర్యా పేర్కొన్నారు.

### అభివృద్ధి పనులకు అడ్డంకులే స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్

ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్న తరుణంలో మండలంలోని గుండ్లపహాడ్ పాఠశాల ఎంపిక కావడం సంతోషకరమైనప్పటికి పాఠశాలలోని అభివృద్ధి పనులను చేపడుతున్న నాటి నుండి నేటి వరకు కొంత మంది కావాలనే ఇలాంటి అడ్డంకులు పెడుతూ నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇందులో భాగంగానే ఇటీవల పాఠశాల పునర్‌నిర్మాణంలో పక్కకు పెట్టిన పాత ఫర్నిచర్, టేకు దుంగలను పాఠశాల ప్రాంగణంలో ఉంటే రక్షణ కరువు అవుతుందని ముందు చూపుతో తనే బాధ్యత వహించి తన ఇంట్లో భద్రత పరుచుకున్నాని భవనం పూర్తయిన అనంతరం ఈ ఫర్నిచర్‌ను, టేకు దుంగలను ఒక గదిలో భద్రపరుస్తామని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్ పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికి తనపై కొందరు కావాలనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సుధాకర్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు.





## కంకర పోశారు..

# రోడ్డు నిర్మాణం మరిచారు

## లేస్తున్న దుమ్ముతో స్థానికుల అవస్థలు

## పాడైన రోడ్డుతో ప్రయాణికుల ఇబ్బందులు

## ఉప్పరపల్లి రహదారికి మోక్షం ఎప్పుడో..!





**ప్రభాతవార్త- చెన్నారావుపేట:**

హడావుడిగా ఉన్నరోడ్డును తవ్వి కంకర పోసిన కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేయకపోవడంతో స్థానికులతో పాటు ప్రయాణికులు ఇబ ్బందులు పడుతున్న దుస్థితి మండలంలో నెలకొంది. చెన్నారావుపేట మండల కేంద్రం నుండి కట్టయ్యపల్లి, ఈర్యతండా, కోనాపురం, ఉప్పరపల్లి, మొ ంద్రాయి మీదుగా మచ్చాపురం వరకు ఉన్న ప్రధాన రహదారి అడుగడుగున గుంతలు పడి అధ్వాన్నంగా మారిపోయింది. ఇదే మార్గంలో నిత్యం ఆర్టీసి బస్సు వరంగల్‌కు వెళ్లడంతో పాటు ప్రైవేటు పాఠశాల బస్సులు ఆటోలు ద్విచక్ర వాహనాలు రద్దీగా ఉంటుంది. చెన్నారావుపేట నుండి ఉప్పరపల్లి వరకు రోడ్డంతా పాడైపోయింది. ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే తాము నరకాన్ని చూస్తున్నామంటున్నారు. అత్యవసర వేళల్లో తాము పడే బాదలు వర్ణనాతీతంగా ఉన్నాయంటున్నారు.

### రోడ్డు తవ్వారు... కంకర పోశారు....

కాగా రోడ్డు నిర్మాణం మంజూరి అయిందంటూ సదరు కాంట్రాక్టర్ సుమారు మూడు నెలల క్రితం హడావుడిగా నిర్మాణ పనులను చేపట్టారన్నారు. మండల కేంద్రంతో పాటు ఈర్యతండా సమీపంలో గతంలో ఉన్నటువంటి పాత రోడ్డును తవ్వి దానిపై కంకర పోశారన్నారు. రోడ్డును తవ్వి కంకర పోయడంతో నూతన రోడ్డు నిర్మిస్తారని సంతోషపడ్డ ప్రయాణికులకు నిరాషే మిగిలింది. నెలలు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం చేపట్టక పోవడంతో ఈ మార్గంలో నడిచే ప్రయాణికులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు.

హడావుడి చేసిన కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం ఎందుకు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. కాగా మండల కేంద్రం నుండి కట్టయ్యపల్లి వరకు ఉన్న కంకర రోడ్డుతో స్థానికులు పడరాని పాట్లు పడుతున్నారు. వాహనాలు వెళుతుండగా వస్తున్న దుమ్మంతా ఇళ్లలోకి చేరుతుందంటున్నారు. దీంతో తాము రోగాల భారిన పడుతున్నామంటున్నారు. ఈ మార్గంలో ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# లోప పోషణపై అవగాహన సదస్సు

**గూడూరు, నవంబర్ 8, ప్రభాతవార్త**

చిన్న పిల్లల్లో లోప పోషణ-నివారణ చర్యల గురించి పట్టణ శివారులోని వడ్డెరగూడెం రైతు వేదిక భవనంలో ఈనెల 9న మండలస్థాయి అవగాహన సదస్సు (వర్క్‌షాప్) నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ తెలిపారు. పోషణ లోపం కారణంగా చిన్న పిల్లల్లో సంభవించే రక్త హీనత, పెరుగుదల లోపం వంటి సమస్యలను ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలను, తల్లిదండ్రులు నిర్వహించాల్సిన భాధ్యతలను, లోప పోషణ కొరకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గురించి ఈ వర్క్‌షాప్‌లో వివరించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.